సీపీఐ బస్సుయాత్ర జయప్రదం చేయాలని కరపత్ర ప్రచారం

విశాలాంధ్ర-కడప రూరల్ : దేశాన్ని కాపాడుకుందాం- రాష్ట్రాన్ని రక్షించుకుందాం.. నినాదంతో సిపిఐ చేపట్టిన రాష్ట్ర బస్సు యాత్ర ఈ నెల 30వ తేదీన సాయంత్రం కడప నగరానికి వస్తున్నందున అధిక సంఖ్యలో మహిళలు పాల్గొని జయప్రదం చేయాలని ఏపీ మహిళా సమాఖ్య రాష్ట్ర సమితి సభ్యురాలు వడ్ల భాగ్యలక్ష్మి కోరారు. ఈ మేరకు ఆదివారం 11వ డివిజన్ మృత్యుంజయకుంటలో కరపత్రాల పంపిణీ చేయడం ద్వారా ప్రచారం చేపట్టారు. బుధవారం సాయంత్రం 5 గంటలకు కడప ఆర్డిఓ కార్యాలయం, పాత కలెక్టరేట్ వద్ద జరిగే బహిరంగ సభకు సిపిఐ రాష్ట్ర నాయకులు, ఏపీ మహిళా సమాఖ్య రాష్ట్ర నాయకురాళ్ళు తదితరులు హాజరవుతున్నారన్నారు. మోడీ, జగన్ ప్రభుత్వాలు అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక, మహిళా వ్యతిరేక విధానాలపైన ప్రజలను చైతన్యవంతం చేసేందుకు రాష్ట్రవ్యాప్తంగా సిపిఐ నాయకులు ఈ బస్సు యాత్ర చేపడుతున్నట్లు తెలిపారు. ఈ బస్సు యాత్రకు 11వ డివిజన్ పరిధిలోని మృత్యుంజయకుంట శివాలయం వద్ద మహిళలు పెద్ద సంఖ్యలో స్వాగతం పలుకుతున్నట్లు పేర్కొన్నారు. మోడీ పరిపాలన ప్రారంభం 2014 లో వంట గ్యాస్ సిలిండర్ ధర 404 రూపాయలు ఉండగా నేడు 1,100 రూపాయలు ఉందని, నిత్యావసర వస్తువుల ధరలు అమాంతం పెరిగాయని విమర్శించారు. ఈ కరపత్ర పంపిణీ ప్రచార కార్యక్రమంలో వెంకటమ్మ, రాముఠమ్మ, వరలక్ష్మి, సుబ్బమ్మ, భాగ్యమ్మ, సుకన్య, సావిత్రి తదితరులు పాల్గొన్నారు.

బస్సు యాత్ర పోస్టర్, కరపత్రాలు పంపిణీ

విశాలాంధ్ర-కాశినాయన : రాష్ట్రాన్ని రక్షించండి దేశాన్ని కాపాడండి అన్న నినాదంతో బస్సు యాత్ర బద్వేల్‌లో జరుగు బహిరంగ సభను జయప్రదం చేయాలని సిపిఐ బద్వేల్ ఏరియా సహాయ కార్యదర్శి పిడుగు మస్తాన్ సీపీఐ కాశినాయన మండల కార్యదర్శి ఎదురు సుబ్బారెడ్డి, ఏఐటీయూసీ నాయకులు కిరణ్, డప్పు కళాకారుల సంఘం నాయకులు జోజప్పలు మండల ప్రజలకు పిలుపునిచ్చారు. సమస్యలపై ఈనెల 30న బద్వేల్‌లో జరిగే బస్సు యాత్రలో ప్రజలందరూ పాల్గొని విజయవంతం చేయాలని మండల ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఎదురు చెన్నారెడ్డి, జీవన్, రాజు, పాల్గొన్నారు.

ఉచిత వైద్యశిబిరానికి విశేష స్పందన

విశాలాంధ్ర-ఒంటిమిట్ట : శ్రీకర హాస్పిటల్ వారి ఉచిత వైద్యశిబిరానికి విశేష స్పందన లభించింది. ఆదివారం మండల కేంద్రమైన ఒంటి మిట్ట లోని జడ్పీహెచ్ఎస్ ఉన్నత పాఠశాలలో శ్రీకర హాస్పిటల్ డాక్టర్ పి.రామాంజనేయులరెడ్డి ఊపిరితిత్తుల వైద్యనిపుణులు ఆధ్వర్యంలో జరిగింది. ఈ వైద్యశిబిరానికి ఒంటిమిట్ట మండలం, సిద్దవటం, నంద లూరు మండలాల నుంచి రోగులు పెద్దఎత్తున హాజరై వైద్యపరీక్షలు నిర్వహించుకున్నారు. ఈ శిబిరంలో మోకాళ్లమార్పిడి, కీళ్లు, ఎముకలు మరియు వెన్నపూస వైద్య నిపుణులు పి.విశ్వేశ్వర్‌రెడ్డి, జనరల్ వైద్య నిపుణులు, షుగర్, బిపి, థైరాయిడ్, టైఫాయిడ్, డెంగ్యూ, మలేరియా విషజ్వరాల వైద్యనిపుణులు ఎస్‌కె మహ్మద్, చిన్నిపిల్లలు వైద్య నిపుణులు దీప్తి ప్రియాంక, దంత వైద్యనిపుణులు డాక్టర్ బి.శైలేంద్ర రెడ్డిలు రోగులను పరిశీలించి వారి సమస్యలను క్షుణ్ణంగా విని వారికి ఉచితంగా మందులను అందజేశారు. ఆరోగ్య శ్రీ లేకున్నా ఆసుపత్రికి రెఫర్ చేస్తామని రామాంజులరెడ్డి అన్నారు.

సేవాధురీణ బిరుదుకు రామకృష్ణారెడ్డి ఎంపిక

విశాలాంధ్ర-కాశినాయన : మండలంలోని ఓబులాపురం గ్రామం సమీపంలో ఉన్న వివేకానంద సేవాశ్రమం వ్యవస్థాపకులు పాపిజెన్ని రామకృష్ణారెడ్డి సేవాధురీణ బిరుదుకు ఎంపిక అయ్యాడు. మొల్ల సాహితీ పీఠం వారు గత 13 సంవత్సరాలుగా రామకృష్ణా రెడ్డి చేస్తున్న సేవలను గుర్తించి ఈ బిరుదుకు ఎంపిక చేశారు. సోమవారం కడపలో ఉప ముఖ్యమంత్రి అంజద్ భాషా చేతుల మీదుగా సేవాధురీణ బిరుదును రామకృష్ణారెడ్డి అందుకోనున్నారు. ఈ బిరుదుకు ఎంపిక కావటం పట్ల మండల ప్రజలు హర్షం వ్యక్తంచేస్తున్నారు.

ఘనంగా నాదెళ్ల దస్తగిరి అమ్మ పుట్టినరోజు వేడుకలు

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : కడప జిల్లా బిసి సెల్ ఉపాధ్యక్షులు నాదెళ్ల దస్తగిరి ముద్దుల కుమార్తె అయినటువంటి నాదెళ్ల దస్తగిరి అమ్మ పుట్టిన రోజు సందర్భంగా ఎన్టీఆర్ సర్కిల్ నందు తన కార్యాలయంలో పుట్టినరోజు వేడుకలు జరుపుకోవడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కడప నగర ఉపాధ్యక్షులు కొండా సుబ్బయ్య మాట్లాడు తూ దస్తగిరి అమ్మ ఇలాంటి పుట్టినరోజులు ఎన్నో జరుపుకోవాలని భవిష్యత్తులో బాగా చదువుకొని మంచి ఉన్న స్థితికి చేరుకొని తల్లిదండ్రులకు కుటుంబానికి జిల్లాకు రాష్ట్రానికి మంచి పేరు తీసుకురావాలని ఆ దేవుడిని కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో పెద్దాయన ఇమ్రాన్ ఖాన్, 47 డివిజన్ ఇంచార్జి జనార్దన్ రెడ్డి, ఐదో డివిజన్ ఇంచార్జి బండి జయ శేఖర్, 22వ డివిజన్ ఇన్చార్జి పుట్టుపోయిన శ్రీనివాసులు, 39 డివిజన్ నాయకులు ఇలియాస్, యువ నాయకులు రియాజ్, శ్రీనాథ్ పాల్గొన్నారు.

అన్ని రకముల వైద్యం కోసం మిత్ర హాస్పిటల్

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : అధునాతన పరికరాలతో అన్ని రకముల వైద్యం కోసం మిత్ర హాస్పిటల్ ను ఏర్పాటు చేశామని ల్యాప్రోస్కోపిక్ సర్జన్ డాక్టర్ జి చంద్రమోహన్ రెడ్డి కాస్మోటిక్ డెంటల్ సర్జన్ డాక్టర్ పి.మాధవిలు అన్నారు. శనివారం నగరంలోని ఎర్రముక్కపల్లె స్టేట్ బ్యాంక్ ఎదురుగా ద్వారకా నగర్ లో మిత్ర హాస్పిటల్ మా తండ్రి సంజీవరెడ్డి, తల్లి లక్ష్మీదేవి లు పూజా కార్యక్రమాలతో ప్రారంభించారు. అనంతరం వారు మాట్లాడుతూ అన్ని రకముల వ్యాధులకు ఆధునిక వైద్యం అందిస్తామన్నారు. కడుపునొప్పి, పిత్రాశాయంలో రాళ్లు, పుండ్లు, గాయాలు, జ్వరము, తలనొప్పి, చర్మ వ్యాధులు, జనరల్ అన్ని వ్యాధులకు వైద్యం శస్త్రా చికిత్స లు చేయబడునున్నారు. 24 గంటలు డాక్టర్లు అందుబాటులో ఉండి మంచి వైద్యం అందిస్తామని, అలాగే డెంటల్ కు సంబంధించిన వంకర పళ్ళు, పిప్పిల్లు, ఎత్తు పళ్ళు, రూట్ కెనాల్ పళ్ళుకు సంబంధించిన అన్ని రకముల చికిత్స లు అందిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో శశసేనారెడ్డి, ఓబుల్ రెడ్డి, దినేష్ రెడ్డి, నగరంలోని ప్రముఖ డాక్టర్లు పాల్గొన్నారు.

రైతులను ఆదుకోవాలి: బిటెక్ రవి

విశాలాంధ్ర-పులివెందుల: పులివెందుల ప్రాంతంలో కరువును ఎదుర్కొంటున్న రైతులను ఆదుకోవాలని టీడీపీ నియోజకవర్గ ఇన్‌చార్జి బిటెక్ రవి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. స్థానిక వైఎస్సార్ ప్రెస్‌క్లబ్‌లో ఆదివారం ఆయన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఖరీఫ్ మొదలైనప్పటి నుంచి ఇంత వరకు చినుకుపడలేదు, రైతులు విత్తనం వేయలదన్నారు. పులివెందుల ప్రాంతంలో ఎక్కువ మంది రైతులు వ్యవసాయంమీద ఆధారపడి జీవనం సాగిస్తున్నారన్నారు. ఖరీఫ్ సీజన్ కూడా పూర్తికావచ్చిందన్నారు. వర్షాభావ పరిస్థితుల వల్ల దుర్భిక్ష పరిస్థితులు నెలకొన్నాయన్నారు. ఈ పరిస్థితులను కడప ఎంపీ అవినాష్‌రెడ్డి, ఓఎస్డీ అనిల్ కుమార్‌రెడ్డిల ద్వారా ముఖ్యమంత్రి జగన్ దృష్టికి తీసుకెళ్లాల్సిన అవసరం ఉంద న్నారు. కనీసం విత్తనం కూడా వేయలేని దయనీయ స్థితిలో రైతులు ఉన్నారన్నారు. కరువు బారిన రైతులకు ఏ విధంగా ఆదుకుంటాలో ముఖ్యమంత్రి జగన్ వివరించాల్సి ఉందన్నారు. అలాగే చిత్రావతిలో సమృద్ధిగా నీరుందన్నారు. ఈ నీటిని చెరువులకు నింపితే మోటార్ల ద్వారా కనీసం సాగులో ఉన్న పంటలను కాపాడుకునే అవకాశం ఉందన్నారు. అరటిఎంసి నీటితో పులివెందుల ప్రాంతంలోని చెరువులను నింపవచ్చన్నారు. రైతులు కూడా చెరువులకు నీరు నింపితే విద్యుత్ మోటార్ల ద్వారా పంటలను కాపాడుకుంటామని తనతో చెప్పినట్లు బిటెక్ రవి వెల్లడించారు. పిల్లకాల్వలకు కూడా నీరు వదిలితే సమీపాన రైతులు కూడా వారి పంటలను కాపాడుకునే అవకాశం ఉందని రైతులు తెలిపారన్నారు. కావున రైతుకు ప్రత్యామ్నా య వసతి కల్పించడంతో పాటు ఇరిగేషన్‌శాఖ అధికారులకు తాము రైతుల తరుపున విన్నవించుకుంటున్నామన్నారు. అలాగే గిడ్డంగివారి పల్లెకు చెందిన జయచంద్రారెడ్డి అను రైతుకు పరిహారం చెల్లించని కారణంగా ఆత్మహత్య చేసుకున్నాడని ఆరోపించారు. గిడ్డంగివారిపల్లె సమీపంలో నిర్మిస్తున్న రిజర్వాయర్ కింద జయచంద్రారెడ్డికి చెందిన కొంత భూమి కోల్పోయిందన్నారు. తాము పరిహారం ఇప్పిస్తాంటూ జయచంద్రారెడ్డిని వేంపల్లె, వేముల జెడ్పీటీసలు వైసీపీలో చేరుకున్నారన్నారు. అయితే జయచంద్రారెడ్డికి రావాల్సి డబ్బు మరొకరి ఖాతాలో జమైందన్నారు. అంతకు ముందు టీడీపీ హయాంలో జయచంద్రారెడ్డి చెక్‌డ్యామ్ కంట్రాక్టు చేశారని, ఇప్పుడు ఆ చెక్‌డ్యామ్ కూడా రిజర్వాయర్‌లోకి పోయిందన్నారు. కానీ జయచంద్రారెడ్డికి రావల్సిన రూ.50లక్షల సొమ్ము ఏమైనట్లో వైసీపీ నాయకులే సమాధానం చెప్పాల్సి ఉందన్నారు. కల్లూరుపల్లె పంచాయతీలో కేవలం టీడీపీ సానుబూతి పరుల పేరిట వారికి పరిహారం రాకుండా వైసీఈ నాయకులు అడ్డుకున్నారన్నారు. రాజకీయ జోక్యం లేకుండా భూ నిర్వాసితులకు పరిహారం అందజేయాలని ఆయన కోరారు. వైఎస్సార్ ప్రెస్‌క్లబ్ ఏర్పాటు చేసిన తర్వాత తమకు మొట్టమొదటిసారి అవకాశమిచ్చిన క్లబ్ సభ్యులను అభినందించారు. కార్యక్రమంలో టీడీపీ నాయకులు జోగిరెడ్డి, అన్నారెడ్డి ప్రసాద్‌రెడ్డి, తూగుట్ల రాఘవరెడ్డి, బొజ్జా మైసూరారెడ్డి, అక్కులుగారి విజయ్ తదితరులు పాల్గొన్నారు.

కృషి ఉంటే విజయం సొంతం : మానవత జిల్లా కార్యదర్శి గంగాధర్

ప్రజా సేవకు పునరంకితమవుతా : డీఎస్పీ శివప్రియ- 'మానవత' సారథ్యంలో డీఎస్పీ కుటుంబీకులకు సత్కారం

విశాలాంధ్ర-యర్రగుంట్ల : కృషికి పట్టుదల తోడైతే విజయం సొంతం కావడం తధ్యమని అందుకు ఉదాహరణగా డీఎస్పీగా ఎంపికైన శివప్రియా రెడ్డిని చెప్పుకోవ చ్చునని మానవతా స్వచ్ఛంద సేవా సంస్థ జిల్లా కార్యదర్శి కల్లూరు గంగాధర్‌రెడ్డి (కేఓఆర్) పేర్కొన్నారు. ఆదివారం స్థానిక గౌతమ్ పాఠశాల ఆవరణంలో డీఎస్పీ శివప్రియ దంపతులకు మానవత ప్రతినిధుల సారథ్యంలో ఘన సత్కారం లభించింది. ఈ సందర్భంగా గంగాధర్ మాట్లాడుతూ ఉన్నత భావాలతో లక్ష్యాలను నిర్దేశించుకొని అందుకు అనుగుణంగా శ్రమించి గౌరవ ప్రదమైన స్థానాన్ని దక్కించుకొన్న శివప్రియను నేటి విద్యార్థులు స్ఫూర్తిగా తీసుకొని ఉన్నత స్థాయి చేరుకోవాలని అభిలషించారు. నిజాయితీ, నిబద్ధతతో విధులు నిర్వహించడం ద్వారా ప్రజాభిమానం చూరగొనాలని ఆయన సూచించారు. సన్మాన గ్రహీత డీఎస్పీ శివప్రియారెడ్డి మాట్లాడుతూ తన ఉన్నతికి కుటుంబ సభ్యులైన తల్లిదండ్రులు, అత్తమామలు, భర్త మణికాంత్‌రెడ్డి ఇచ్చిన సహకారం మరువలేనిదన్నారు. తన తండ్రి రామశేఖర్‌రెడ్డి మానవత సంస్థలో సభ్యులు కావడం తనకు గర్వంగా ఉందన్నారు. భవిష్యత్‌లో ఈ సంస్థకు తన సహకారం తప్పక ఉంటుందని హామీ ఇచ్చారు. విధి నిర్వహణలో చట్టాలు, నియమనిబంధనలు పాటించి ప్రజాసేవకు పునరంకితమవు తానని తద్వారా ఇటు కుటుంబానికి, ఈ ప్రాంతానికి గౌరవం దక్కేలా వ్యవహరిస్తానని స్పష్టం చేశారు. డీఎస్పీ దంపతులతో పాటు తల్లిదండ్రులు రామశేఖర్‌రెడ్డి, విజయ లక్ష్మిలను పూల మాలలు, దుశ్శాలువలతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా వారికి సంస్థ పక్షాన జ్ఞాపికలను అందజేశారు. ఈ కార్యక్రమంలో సంస్థ స్థానిక అధ్యక్షులు జీరెడ్డి మల్లికార్జునరెడ్డి, కోశాదికారి రాచమల్లు రాజవర్ధన్‌రెడ్డి, చైర్మన్ రఘురామిరెడ్డి, సానేపల్లె మధుసూదన్‌రెడ్డి, తోటశ్రీనివాసులు రెడ్డి, కత్తి ప్రతాప్‌రెడ్డి, సాంబశివారెడ్డి, కౌన్సిలర్లు లక్ష్మిఈశ్వరి, హేమలత, జీరెడ్డి వసుంధర, ప్రమీల, సభ్యులు పాల్గొన్నారు.

ఘనంగా ఎంపీ అవినాష్ రెడ్డి జన్మదిన వేడుకలు

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : కడప పట్టణంలోని, స్థానిక నూర్జహాన్ కల్యాణ మండపంలో వైసీపీ గల్ఫ్ కన్వీనర్ బిహెచ్ ఇలియాస్ ఆధ్వర్యంలో ఎంపీ వై.యస్. అవినాష్ రెడ్డి జన్మదిన వేడుకలు, గల్ఫ్ ప్రవాసాంధ్రుల నడుమ ఉప ముఖ్యమంత్రి అంజాద్ బాషా భారీ కేక్ కట్ చేసి యువ నాయకులు వై.యస్. అవినాష్ రెడ్డికి జన్మదిన హార్దిక శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా అంజాద్ బాషా మాట్లాడుతూ వై.యస్.ఆర్. జిల్లా ప్రజలకు అనునిత్యం అందుబాటులో ఉంటూ జిల్లా ప్రజల సమస్యలను పరిష్కరిస్తున్న అవినాష్ రెడ్డి భవిష్యత్తు రాజకీయాలలో ఉన్నత శిఖరాలు అధిరోహించాలని ఆశాభావం వ్యక్తం చేశారు. గల్ఫ్, కువైట్ కన్వీనర్లు ఇలియాస్, ముమ్మడి బాలిరెడ్డి మాట్లాడుతూ గల్ఫ్ సమస్యలపై అవగాహన ఉన్న నాయకులు గల్ఫ్ ప్రవాసాంధ్రులు అంటే ప్రత్యేక అభిమానం చుపించే నాయకులు కార్యకర్తలకు అనునిత్యం అందుబాటులో ఉంటూ వారి సమస్యలను పరిష్కరిస్తున్న ప్రజా నాయకులు వై.యస్. అవినాష్ రెడ్డి గారికి గల్ఫ్ ప్రవాసాంధ్రుల తరఫున హృదయ పూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలుపుతూ ఇలాంటి జన్మదినాలు మరెన్నో చేసుకోవాలని భగవంతుని ప్రార్థి స్తున్నామన్నారు. జన్మదిన వేడుకలు కార్యక్రమానికి సహకారం అందించిన యూఏఈ (దుబాయ్) కన్వీనర్ సయ్యద్ అక్రమ్, కువైట్ వైకాపా మైనారిటీ నాయకులు షేక్ రహమతుల్లాకి ఇలియాస్ ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వైకాపా కువైట్ కో కన్వీనర్ యం.వి.నరసారెడ్డి, ఏపీఎన్ఆర్టీఎస్ రీజినల్ కో ఆర్డినేటర్ నాయని మహేష్ రెడ్డి, అధికార ప్రతినిధి పి.సురేష్ రెడ్డి, కడప ఎన్ఆర్ఐ'స్ గ్రూప్ సభ్యులు షేక్ అన్సర్, బాబూభాయ్, షేక్ గయాజ్, షేక్ ఉస్మాన్, కువైట్ రెడ్డీస్ వెల్ఫేర్ సభ్యులు మధుసూదన్ రెడ్డి, వి.పి రామచంద్ర రెడ్డి, గజ్జల నరసారెడ్డి, ఆరవ సుబ్బారెడ్డి, జి.ప్రవీణ్ కుమార్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

భవన కార్మికుల క్లెయిమ్‌లను పరిష్కరించాలి

విశాలాంధ్ర-వేంపల్లె: నాలుగేళ్లుగా పెండింగ్‌లో ఉన్న భవన కార్మికు లకు సంబంధించిన క్లెయిమ్‌లను వెంటనే పరిష్కరించాలని ఆ సంఘం మండల అధ్యక్షుడు బి రామాంజనేయులు డిమాండ్ చేశారు. స్థానిక జిటి పంక్షన్ హాలులో ఆదివారం భవన కార్మికులతో సమావేశమైన ఆయన మాట్లాడుతూ సంక్షేమ బోర్డు ద్వారా అందాల్సిన సంక్షేమ ఫలాలు ఇంత వరకు అందలేదన్నారు. ప్రభుత్వం సంక్షేమ బోర్డు పరిధిలోని రూ.17వందల కోట్లు నిధులను పక్కదారి పట్టించి కార్మికుల నోట్లో దుమ్ముకొట్టిందన్నారు. ఈ విషయమై సోమవారం కడప నగరంలోని కార్మికశాఖ కార్యాలయం ఎదుట నిర్వమించబోయే ధర్నాకు నియోజకవర్గ పరిధిలోని కార్మికులందరూ తరలి రావాలని ఆయన పిలుపునిచ్చారు. కార్యక్రమంలో కోశాధికారి నాగేశ్వర రావు, సభ్యులు కృష్ణయ్య, గోపాలకృష్ణ, చిన్నటోపి, రమణ, ప్రతాప&, బాషా తదితరులు పాల్గొన్నారు.

5కె రెడ్ రన్ మార్తాన్ కార్యక్రమాన్ని విజయవంతం చేయండి

విశాలాంధ్ర-కడప : జిల్లా ఎయిడ్స్ నియంత్రణ మరియు నివారణ సంస్థ ఆధ్వర్యంలో కార్యక్రమం కమిటీ అధ్యక్షులు డాక్టర్ కే నాగరాజు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఎయిడ్స్ నియంత్రణ సొసైటీ ఆదేశాల మేరకు జిల్లా ఎయిడ్స్ నియంత్రణ మరియు నివారణ సంస్థ జిల్లా వైద్య ఆరోగ్యశాఖ కడప వారు సంయుక్తంగా నిర్వహిస్తున్న 5కే రెడ్ రన్ మార్తాన్ ఈనెల 29వ తేదీ మంగళవారం ఉదయం ఐదు గంటల 30 నిమిషాలు రిజిస్ట్రేషన్ చేసుకుని, ఆరు గంటలకు స్థానిక మహావీర్ సర్కిల్ కొత్త కలెక్టరేట్ రోడ్డు నుంచి రిమ్స్ బ్రిడ్జి వరకు మరియు యూటర్న్ తీసుకుని మహావీర్ సర్కిల్ చేరుకోవలెను. ఈ కార్యక్రమము డిఎం అండ్ హెచ్ ఓ డాక్టర్ కె నాగరాజు కమిటీ అధ్యక్ష తన మరియు జిల్లా క్రీడా శాఖ, నెహ్రూ యువ కేంద్ర, శాఖ, విద్యాశాఖ, ఉన్నత విద్య క్లాప్స్ ఎన్సిసి విభాగాల అధికారుల సహకారంతో నిర్వహిం చడం జరుగుతుంది. మరియు ఈ కార్యక్రమంలో భాగంగా రీల్ మేకింగ్, డ్రామా, క్విజ్ పోటీలు (హెచ్ఐవి/ ఎయిడ్స్ అవగాహన) నిర్వహిం చడం జరుగుతుంది. కార్యక్రమంలోని విజేతలు అందరికీ జిల్లాస్థాయి రాష్ట్రస్థాయి మరియు జాతీయ స్థాయిలో క్యాష్ ప్రైస్ వారి సొంత ఖాతాలో బ్యాంకు జమ చేయడం జరుగుతుంది. పాల్గొనవలసిన వారు పైన తెలిపిన డిపార్ట్మెంట్ అధికారులతో సంప్రదించగలరు.

జ్యోతి చెంచు నాగయ్యకు ఘన నివాళులు

విశాలాంధ్ర-కడప: సిద్దవటం మండలంలోని వెంకటాయపల్లి గ్రామానికి చెందిన జ్యోతి చెంచు నాగయ్య గత కొద్ది రోజుల నుంచి అనారోగ్యంతో బాధ పడుతూ చికిత్స పొందుతూ శనివారం రాత్రి కన్నుమూశారు. ఈ సందర్భంగా సింగిల్ విండో అధ్యక్షుడు జ్యోతి జగదీశ్వర్ రెడ్డి అయన భౌతికయాన్ని సందర్శించి నివాళులర్పించి దహన సంస్కారాలు కోరకు వారి కుటుంబ సభ్యులకు ఆర్థిక సహాయం చేశారు. మరియు చెంచు నాగయ్య కుటుంబాన్ని జ్యోతి జగదీశ్వర్ రెడ్డి పరామర్శించడం జరిగింది.

మధర్ తెరీస్సా చిత్ర పటాన్ని అందచేసిన పూర్వపు విద్యార్థులు

విశాలాంధ్ర-కడప : సిద్దవటం మండల కేంద్రమైన సిద్దవటం 30 పడకల ప్రభుత్వ ఆసుపత్రికి సిద్దవటంకు చెందిన పూర్వపు విద్యార్థులు మధర్ థెరీస్సా చిత్ర పటాన్ని ఆసుపత్రి వైద్యాధికారి డాక్టర్ మధుశేఖర్‌కు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తాము సిద్దవటం లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 1984-85 సంవత్సరంలో 10 వ తరగతి చదువుకున్న పూర్వపు విద్యార్థులమన్నారు. శనివారం మధర్ థెరీస్సా జయంతి సందర్భం గా ఇక్కడ నూతన ఆసుపత్రికి ఆమె చిత్రపటాన్ని అందజేశామని వారు తెలిపారు.

బిజెపికి వెంకటసుబ్బారెడ్డి గుడ్‌బై

సైకిలెక్కిన ఆర్ఎంపి వైద్యుడు- చంద్రబాబు సమక్షంలో టీడీపీలో చేరిక

విశాలాంధ్ర-వేంపల్లె: పులివెందుల అసెంబ్లీ పరిధిలో ప్రజాదరణ నాయకుడిగా పేరుతెచ్చుకున్న వెంకటసుబ్బారెడ్డి ఎట్టకేలకు బిజెపికి గుడ్‌బై చెప్పారు. చాలా కాలంగా బిజెపిలో ఒకరిద్దరి ఒంటెద్దుపోకడలను జీర్ణించుకోలేక పార్టీ వీడుతారన్న ఊహాగానాలకు ఎట్టకేలకు తెరపడింది. తర్జనభర్జనల అనంతరం తన అనుచరులు, అనుయాయుల ఆకాంక్ష మేరకు కమలం వీడి సైకిలెక్కారు. ఏకంగా ఆ పార్టీ జాతీయ అధ్యక్షుడు, మాజీ సీఎం చంద్రబాబు సమక్షంలో టీడీపీ కండువా గప్పుకున్నారు. 1990లో అరంగేట్రం చేసిన వెంకటసుబ్బారెడ్డి 2014 ఎన్నికల్లో బిజెపి అభ్యర్థిగా పులివెందుల అసెంబ్లీ నుంచి పోటీచేశారు. విజయం మాట పక్కనపెడితే ప్రత్యర్థి పార్టీలకు గట్టి పోటీ ఇచ్చారు. చాలా కాలంగా ఆయన ఆర్ఎంపి వైద్యుడిగా వైద్యసేవలందిస్తుండటంతో పల్లె నుంచి పట్నం దాకా సుబ్బారెడ్డికి మంచి పరిచయాలు ఉన్నాయి. వివిధ సామాజిక సేవల్లో ముందుంటూ వచ్చిన సుబ్బారెడ్డికి ప్రజల నుంచి విశేష ఆదరణ అభించింది. సుబ్బారెడ్డి చేరికతో టీడీపీకి మరింత బలం చేకూరినట్లు గా రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు. బిజెపికి సుబ్బారెడ్డి ఝలక్ ఇవ్వడంతో ఆ పార్టీ శ్రేణుల్లో నిరుత్సాం కనిపించింది. సుబ్బారెడ్డి టీడీపీలో చేరడం పట్ల మండల కన్వీనరు రామమునిరెడ్డి, ఆ పార్టీ నాయకులు బాలస్వామిరెడ్డి, జగన్నాథరెడ్డి, తెలంగాణవలి, బాలకృష్ణారెడ్డి, షేక్ మహ్మద్, ఐదయతుల్లా, దక్కా రమేష్, మడక శ్రీనివాసులు హర్షం వ్యక్తచేశారు. సుబ్బారెడ్డి మాట్లాడుతూ తన అభిమానులు, అనుచరుల అభీష్టం మేరకే తాను ఈ నిర్ణయం తీసుకున్నాన్నారు. రాబోవు ఎన్నికల్లో ఇన్‌చార్జి బిటెక్ రవి ఆధ్వర్యంలో టీడీపీ శ్రేణులందరినీ కలుపుకుని పార్టీ విజయం కోసం తన వంతు కృషి చేస్తానన్నారు.

ఘనంగా అవినాష్‌రెడ్డి బర్తడే

విశాలాంధ్ర-పులివెందుల: పులివెందుల పట్టణ పరిధిలోని శ్రీవారి ఆలయం చెంతన ఉన్న టెంకాయల మం డి యజమాని శ్రీనివాసులరెడ్డి ఆధ్వర్యంలో కడప ఎంపీ వైఎస్ అవినాష్‌రెడ్డి పుట్టినరోజు వేడుకలు ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన వైసీపీ వేర్‌హౌస్ డైరెక్టరు సైదాపురం సురేష్‌రెడ్డి కేక్‌కట్ చేశారు. కడప పార్లమెంటు సభ్యులుగా అవినాష్‌రెడ్డి అందించిన సేవలను కొనియాడారు. కార్యక్రమంలో వైసీపీ విద్యార్థి విభాగపు అధ్యక్షుడు పోరెడ్డి జస్వంత్‌రెడ్డి అలియాస్ నాని, టెంకాలయ రాము, మాధవాచారి, పెద్ద ఎత్తున వైసీపీ కార్యకర్తలు పాల్గొన్నారు.

ఘనంగా అవినాష్‌రెడ్డి జన్మదిన వేడుకలు

విశాలాంధ్ర-అట్లూరు : కడప పార్లమెంటు సభ్యులు వైఎస్ అవినాష్‌రెడ్డి అంటే అట్లూరు మండల యువ నాయకుడు అట్లూరు ఎంపీపీ ఇన్‌చార్జి పోతిరెడ్డి రెడ్డయ్యకు ఎనలేని అభిమా నం. అవినాష్‌రెడ్డి జన్మదినం అంటే చాలు అట్లూరు మండలంలో పోతిరెడ్డి రెడ్డయ్య ఆధ్వర్యంలో పెద్ద పండుగే. కడప జిల్లా అభివృద్ధి కోసం అట్లూరు మండల అభివృద్ధి కోసం సకల జన నేత కడప ఎంపీ వైఎస్ అవినాష్‌రెడ్డి జన్మదిన వేడుకలు మండల నాయకుడు రెడ్డయ్య ఆధ్వర్యంలో ఆదివారం సాయంత్రం మరింత ఉల్లాసంగా ఉత్సాహంగా సాగాయి. ఈ కార్యక్రమంలో స్టేట్ ఫారెస్టు డైరెక్టర్ ఆర్. మల్లికార్జునరెడ్డి, సచివాలయాల మండల కన్వీనర్ (మన్యంవారి పల్లె ఉపసర్పంచ్) మల్లికార్జునరెడ్డి, మండల రెండవ వైస్ ప్రెసిడెంట్ సుబ్బారెడ్డి, వైసీపీ నాయకులు కొల్లు సుబ్బారెడ్డి, మల్లు సుబ్బారెడ్డి, సింగన ఓబుల్‌రెడ్డి, పొత్తపి నరసింహ, ఎస్‌వెంకటాపురం లక్ష్మీనరసయ్య, వరికుంట రాజా, బుర్రి వేణుగోపాల్, తిరుపాల్‌రెడ్డి, డి.వెంకటేశ్వర్లు యాదవ్ (డీలర్), అగ్రహారం నరసారెడ్డి, నాయకులు, పాల్గొన్నారు.

రామాపురం పుణ్యక్షేత్రంలో ఘనంగా ఉత్తర ద్వారా దర్శనం

విశాలాంధ్ర - కమలాపురం : మండల పరిధి లోని రామాపురం పుణ్యక్షేత్రంలో ఆదివారం తొలి ఏకాదశి సంద ర్భంగా శ్రీ మహాలక్ష్మి మోక్ష నారాయణ స్వామి ఉత్తర ద్వార దర్శనం ఘనంగా నిర్వహించారు. ఉత్తర ద్వారాదర్శనం గుండా మోక్ష నారాయణ స్వామి వాళ్లను భక్తులు దర్శించుకోవడం మహా పుణ్యఫలం వేద పండితులు తెల్లవారుజామునే స్వామి వాళ్లకు అభిషేకాలు నిత్య కళ్యాణ దేవతలకు కళ్యాణోత్సవం చేపట్టారు. భక్తులకు తీర్థ ప్రసాదులు అందజేశారు. అనంతరం సాయంత్రం ఆలయ మాడ వీధుల్లో స్వామివార్లను ఊరేగింపు తదితర కార్యక్రమాలు వైభవంగా నిర్వహించారు. ఉత్తరద్వారా దర్శనానికి జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి స్వామి వార్లను దర్శించుకున్నారు. భక్తులకు అన్నదానం సౌకర్యాలు కలిగించి భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఆలయ నిత్య సేవకుడు కాశీభట్ల సాయినాథ్ శర్మ ఆధ్వర్యంలో ఏర్పాట్లను నిర్మించారు.

జయాకర్‌ను పరామర్శించిన ఎమ్మెల్యే

విశాలాంధ్ర-ప్రొద్దుటూరు: జేఎంటీటీ ఛానల్ విలేకరి బడుగు జయాకర్ పెరాలసీస్‌తో పట్టణంలోని ఓ ప్రైవేటు ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు. విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే రాచ మల్లు ప్రసాద్‌రెడ్డి జయాకర్‌ను పరామర్శించారు. అనంతరం డాక్టర్‌తో మాట్లాడి మంచి ట్రీట్‌మెంట్ ఇవ్వాలని, ఎంత ఖర్చు అయిన తాను చెల్లిస్తానని ఎమ్మెల్యే తెలిపారు. ఎమ్మె ల్యే వెంట పోలీస్‌కంప్లైంట్ అథారిటీ మెంబర్ కాకర్ల నాగశేశారెడ్డి, కౌన్సిలర్ వరికూటి ఓబుల్‌రెడ్డి, ప్రెస్‌క్లబ్ ప్రెసిడెంట్ నరేంద్ర, ట్రేజరర్ పవన్, ఎలక్ట్రానిక్, ప్రింట్ మీడియా ప్రతినిధులు పాల్గొన్నారు.

యాదవ అన్నదాన సత్రం ప్రెసిడెంట్ ఎంపిక



విశాలాంధ్ర-బ్రహ్మంగారి మఠం: మండల పరిధిలోని వీరబ్రహ్మేంద్రస్వామి ఆశీస్సులతో యాదవుల అన్నదాన సత్రం ప్రెసిడెంట్‌గా పెరుగు కృష్ణయ్యయాదవ్‌ను ప్రెసిడెంట్‌గా ఏకగ్రీవంగా ఎంపిక చేశారు. ఆదివారం యాదవుల అన్నదాన సత్రంలో పుట్టా కళ్యాణ మండపంలో కమిటీని ఎంపిక చేయడంతో అందులో భాగంగానే సభ్యులందరు కలిసి ప్రెసిడెంట్‌గా ఎంపిక చేశారు. త్వరలో మరోకొంతమందితో కార్యదర్శి, కోశాధికారి, ఉపాధ్యక్షుల ఎంపిక ఉంటుందని కమిటీ సభ్యులు తెలిపారు. ఈ సంధర్భంగా నూతనంగా ఎంపికైన పెరుగు కృష్ణయ్యయాదవ్ మాట్లాడుతూ వీరబ్రహ్మేంద్రస్వామి ఆశీస్సులతో యాదవుల సామాజిక అన్నదాన సత్రం అధ్యక్షునిగా తనకు బాధ్యతలు కల్పించిన సంఘం పెద్దలకు, కమిటీ వారికి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మల్లెపల్లె సర్పంచ్ భర్త నారాయణ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

బస్సు యాత్ర జయప్రదానికి ఏఐఎస్ఎఫ్ ర్యాలీ

విశాలాంధ్ర-ప్రొద్దుటూరు: సీపీఐ బస్సు యాత్ర జయప్రదంకై ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో పట్టణంలో బైక్‌ర్యాలీని సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు బి.రామయ్య ప్రారంభించారు. ఈ ర్యాలీ స్థానిక పెన్నానగర్‌లోని సీపీఐ కార్యాలయం నుండి ఏఐఎస్ఎఫ్ పట్టణ అధ్యక్షుడు సందీప్ ఆధ్వర్యంలో బైకు ర్యాలీ ప్రారంభమైంది. పట్టణంలోని గాంధీరోడ్డు, టీబీరోడ్డు, పాతబస్టాండ్, శివాలయం సెంటర్, బస్టాండ్ వరకు తిరిగి రాజబాట వీధి, బంగారంగళ్లలో పర్యటించిన జాత తిరిగి సీపీఐ కార్యాలయం వరకు కొనసాగింది. ఈ బస్సు యాత్రను విద్యాసంస్థలు, వ్యాపారం, వాణిజ్య రంగాల కు చెందిన వారు మరియు రైతాంగం పెద్దఎత్తున హాజరై జయప్రదం చేయాలని సీపీఐ నేతలు కోరారు. ఈ బైక్ ర్యాలీలో సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు బి.రామయ్య, సీపీఐ ఏరియా కార్యదర్శి పి.సుబ్బరాయుడు, ఇన్సాఫ్ జిల్లా కార్యదర్శి షరీఫ్, ఏఐఎస్ఎఫ్ పట్టణ నాయకులు విక్రమ్, దస్తగిరి, చాంద్‌బాష, గంగాధర్ పాల్గొన్నారు.

విశాలాంధ్ర
వైయస్ఆర్ కడప జిల్లా



ఇది నా అదృష్టం
టిటిడి పాలకవర్గ సభ్యులు మాసీమ రాజగోపాల్ రెడ్డి

విశాలాంధ్ర- కడప కార్పొరేషన్: కలియుగ ప్రత్యక్ష దైవం శ్రీలక్ష్మీ వెంకటేశ్వర స్వామి కి సేవ చేసుకునే భాగ్యం కలగడం అదృష్టంగా, సుకృతంగా భావిస్తున్నానని తిరుమల తిరుపతి దేవస్థాన పాలకవర్గ సభ్యులు మా సీమ రాజా గోపాల్ రెడ్డి తెలిపారు. నగరంలోని తన నివాసంలో ఆయన అభిమాను లు ఘనంగా సన్మానించారు ఈ సందర్భంగా పాత్రికేయులతో టీటీడీ పాలకవర్గ సభ్యులు మా సీమ రాజా గోపాల్ రెడ్డి మాట్లాడారు. టీటీడీ పాలకవర్గ సభ్యులుగా నాకు అవకాశం కల్పించినందుకు సీఎం వైఎస్. జగన్మోహన్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. ఇందుకు సహకరించిన ప్రభుత్వ ప్రధాన సలహాదారులు సజ్జల రామకృష్ణారెడ్డి, ఉప ముఖ్యమంత్రి ఎస్ బి. అంజాద్ బాష, కడప ఎంపీ వైఎస్. అవినాష్ రెడ్డి, మేయర్ కె.సురేష్ బాబు, ఎమ్మెల్యే పి. రవీంద్రనాథ్ రెడ్డికి లకు ధన్యవాదాలు తెలిపారు. తిరుమల తిరుపతి దేవస్థానం పాలకవర్గ సభ్యునిగా మొదటిసారిగా నాకు జగన్ ప్రభుత్వం అవకాశం కల్పించిందని కొనియాడారు. ఈ అవకాశం నాకు రావడం గొప్ప వరంగా భావిస్తున్నానని చెప్పారు. ఈ కార్యక్రమంలో కాంట్రాక్టర్ రాజా సుబ్బన్న ఆయన అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

అనుమతి లేని వ్యాపారాలపై విజిలెన్స్ ఆరా..!

పట్టించుకోని మున్సిపల్ అధికారులు- పురపాలిక ఆదాయానికి మంగళం- నిర్లక్ష్యపు అధికారులపై కొరడా

విశాలాంధ్ర-యర్రగుంట్ల : గ్రామ పంచాయతీలను పురపాలికలుగా మార్చిన నేపథ్యంలో మున్సిపల్ చట్టాలు, నియమనిబంధనలను సదరు యంత్రాంగం తప్పక అమలు చేయాల్సి ఉంటుంది. లేనిపక్షంలో పురపాలిక రాబడికి గండిపడి ఆదాయ వనరులు దెబ్బతినే అవకాశాలు అధికం. ప్రస్తుతం ఎర్రగుంట్ల పురపాలికలో ఆదాయ వనరులను పెంపొందించుకొనే చర్యలు శూన్యమని చెప్పవచ్చు. ఫలితంగా ఆదాయం లేక అభివృద్ధి కూడా అంతంతమాత్రంగానే ఉందన్న వాదన బలంగా వినిపిస్తోంది. ప్రజల నుండి ఇంటి, నీటి పన్నులు వసూలు చేసేందుకు ఉత్సాహం చూపే సిబ్బంది ఇతర మార్గాలలో ఆదాయ వనరులను పెంపొందించుకునే దిశగా ఉండబడిన చట్టాలను ఎందుకు వినియోగించుకోరో అర్థం కాని అంశం. ముఖ్యంగా వ్యాపార సంస్థల ద్వారా నిబంధనల మేరకు ట్రేడ్ లైసెన్స్ ఫీజులను వసూలు చేయాల్సి ఉంటుంది. అయితే దశాబ్దం దాటినా ఆ దిశగా పూర్తిస్థాయిలో చర్యలు లేవని చెప్పవచ్చు. ఫలితంగా ఎన్నో బడా వ్యాపార సంస్థలు అధిక లాభాలు ఆర్జిస్తూ తమ కార్యకలాపాలను నిర్విఘ్నంగా కొనసాగించుకోవడం పరిపాటిగా మారింది. మరో వైపు తగినన్ని నిధులు లేని కారణంగా పురపాలిక పరిధిలో అనేక ప్రాంతాలు మౌలిక వసతులకు దూరంగా ఉండిపోయాయి. సిమెంటు రోడ్లు, వీధి దీపాలు కూడా లేని నివాస ప్రాంతాలు చాలానే ఉన్నాయి. స్థానికంగా పన్నుల రూపంలో రాబడిని పెంచుకొనే మార్గాలను అన్వేషించకపోవడం తెలిసినా నిర్లక్ష్య వైఖరి ప్రదర్శించడం జరుగుతోంది. ప్రధాన రహదారులపైనే రూ.లక్షల్లో నడిచే వ్యాపార సంస్థలు కంటికి కనిపిస్తున్నప్పటికీ ట్రేడ్ లైసెన్స్‌లు, ఫీజుల వసూళ్లపై చర్యలు నామమాత్రంగా ఉన్నాయి. అనేక రకాల వ్యాపారాలు ఇక్కడ కొనసాగుతున్నాయి. చిరు వ్యాపారులపై గేటు వసూళ్ల రూపంలో తమ ప్రతాపం చూపించే పురపాలిక యంత్రాంగం బడా వ్యాపారులపై ఎందుకు ప్రేమను చూపిస్తున్నారోఓ అర్థం కావడం లేదని కొందరు విమర్శిస్తున్నారు. వాణిజ్య వ్యాపార పరంగా పురపాలిక చట్టం పరిధిలోకి వచ్చే ప్రతి అంశంపై దృష్టి సారించినట్లయితే మున్సిపల్ ఖజానాకు రాబడి పెరిగే అవకాశం ఉంటుంది. పురపాలిక పరిధిలో ఎలాంటి అనుమతులు లేకుండా పదుల సంఖ్యలో వ్యాపార సంస్థలు తమ కార్యకలాపాలను నిరాటంకంగా కొనసాగిస్తున్నాయని చెప్పవచ్చు. అలాంటి వ్యాపార సంస్థలను గుర్తించి ట్రేడ్ లైసెన్స్‌లు మంజూరు చేయాల్సి ఉంది. కానీ సదరు యంత్రాంగం అటువైపు చర్యలు తీసుకున్న దాఖలాలు లేవు. సంబంధిత అధికారిని కదిలిస్తే వ్యాపారులు నిబంధనల మేరకు ఫీజులు కట్టే పరిస్థితిలో లేరన్న ఉదాసీన సమాధానాన్ని ఇవ్వడం ఆయన పనితీరుకు నిదర్శనం. ప్రజాధనాన్ని ప్రతినెలా జీతం రూపంలో పుచ్చుకుంటున్న ఉద్యోగులు వారి విధులను సక్రమంగా నిర్వర్తించడం కనీస బాధ్యత. అలాకాకుండా వ్యాపారులు చెల్లించరంటూ నిర్లక్ష్యపు సమాధానం చెప్పడం ఏ మేరకు సబబో సదరు అధికారి ఆత్మవిమర్శ చేసుకోవాల్సి ఉంది. అలాకాని పక్షంలో విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ శాఖ దృష్టికి ఈ అంశాన్ని ఎవరో ఒకరు తీసుకెళ్లే అవకాశం కూడా లేకపోలేదు. ప్రస్తుతం ఇక్కడ అదే జరుగుతోంది. పట్టణానికి చెందిన ప్రజాస్వామిక వాదులు కొందరు ఈ విషయాన్ని ఇప్పటికే సదరు విజిలెన్స్ అధికారుల దృష్టికి తీసుకెళ్లినట్లు సమాచారం. వీరు త్వరలోనే ఎర్రగుంట్ల నగరపాలికలో కొనసాగుతున్న ట్రేడ్ లైసెన్స్‌లు లేని వ్యాపార దుకాణాలపై దాడులు చేసే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. ఇదే సమయంలో సదరు అధికారులపై కొరడా ఝుళిపించే అవకాశాలు కూడా లేకపోలేదని వారు గుర్తుచేస్తున్నారు.

గొర్రెలమందపై కుక్కల దాడి
12గొర్రెలు మృతి

విశాలాంధ్ర- లింగాల: గొర్రెల మందపై కుక్కలు దాడి చేసిన సంఘటన లింగాల మండలం బోనాల గ్రామంలో చోటు చేసుకుంది. ఈ ఘటనలో సుమారు 12 గొర్రెలు మృతి చెదాయి. ఈ దాడి సంఘటనకు సంబంధించి గొర్రెల యజ మాని రామాంజనేయులు మాట్లాడుతూ ఆదివారం తెల్లవారు జామున గొర్లమందపై కుక్కలు దాడిచేశాయన్నారు. ఈ ఘటనలో సుమారు 12 గొర్రెలు మృతి చెందాయన్నారు. వాటి విలువ లక్ష రూపాయల దాకా నష్టం వాటిల్లిందన్నారు. గొర్రెల ఆధారంగా జీవనం సాగిస్తున్నానన్నారు. హఠాత్తుగా గొర్రెలపై కుక్కలు దాడిచేయడం, 12 గొర్రెలు మృతి చెందడంతో దిక్కుతెలియని పరిస్థితి ఎదురైందన్నారు. ప్రభుత్వం స్పందించి ఆర్థికపరంగా ఆదుకోవాలని ఆయన విజ్ఞప్తిచేశారు.

ధర్నాను జయప్రదం చేద్దాం

విశాలాంధ్ర-యర్రగుంట్ల : భవన నిర్మాణ రంగ కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యల సాధనకై సోమవారం కడపలోని జిల్లా కార్మికశాఖ కార్యాలయం ఎదుట జరుగనున్న ధర్నా కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని జిల్లా భవన నిర్మాణ కార్మిక సంఘం కార్యనిర్వాహక అధ్యక్షులు ఎస్.రాధాకృష్ణ పిలుపునిచ్చారు. ఆదివారం స్థానికంగా జరిగిన సంఘం సభ్యుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ గత నాలుగేళ్లుగా వైసీపీ ప్రభుత్వం బవన నిర్మాణ కార్మిక సంక్షేమ బోర్డు ద్వారా సదరు కార్మికులకు అందాల్సిన సంక్షేమ ఫలాలను దక్కనీయ కుండా నిధులను దారి మళ్లించిందని ఆరోపించారు. సంక్షేమ బోర్డు సుమారు 1700 కోట్ల నిధులను దారిమళ్లించిందని ఆయన గుర్తుచేశారు. సమావేశంలో సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు ఎంవి సుబ్బారెడ్డి మాట్లాడుతూ ఈ నెల 31వ తేదీన ఎర్రగుంట్లకు చేరుకోనున్న బస్సు యాత్రను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో దానం, చిరంజీవి, నాగసుబ్బయ్య, జయరామిరెడ్డి, ఆంజనేయులు, దయాకర్, కాశయ్య తదితరులు పాల్గొన్నారు.

బొజ్జ శ్రీనివాసులను పరామర్శించిన తులసిరెడ్డి

విశాలాంధ్ర-కడప కలెక్టరేట్ : కడప నగరంలోని ప్రైమ్ హాస్పిటల్ నందు కుడి భుజం ఆపరేషన్ చేయించుకుని చికిత్స పొందుతున్న చింతకొమ్మదిన్నె మండలం కాంగ్రెస్ అధ్యక్షుడు బొజ్జ శ్రీనివాసులను ఆదివారం మాజీ రాజ్యసభ సభ్యులు, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర మీడియా చైర్మన్ డాక్టర్ ఎన్. తులసిరెడ్డి పరామర్శించారు. అధైర్య పడకుండా వైద్యులు సూచించిన నియమాలు పాటించాలని మంచి పౌష్టిక ఆహారం తీసుకోవా లని సంపూర్ణ ఆరోగ్యంతో త్వరగా కోలుకొని కుటుం బానికి ప్రజా క్షేత్రానికి అండగా ఉండాలని ఆకాంక్షించారు.

నేత్రదానంపై అవగాహన అవసరం

విశాలాంధ్ర-పులివెందుల: నేత్రదానంపై అవగాహన ఎంతో అవసరమని స్నేహితఅమృతహస్తం సేవా సమితి అధ్యక్షుడు రాజు పేర్కొన్నారు. స్థానిక మానవతా స్వచ్ఛంద సంస్థ కార్యాలయంలో ఆదివారం నిర్వహించిన నెలవారి సమావేశంలో ఆయన నేత్రదానంపై విశదీకరించారు. రాజు మాట్లాడుతూ మరణించిన వారి కుటుంబ సభ్యులకు నేత్రదానం ఆవశ్యకత ను వివరించాలన్నారు. అంధ రహిత సమాజ స్థాపన కు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని కోరారు. కార్యక్రమంలో మానవత సంస్థ చైర్మన్ డివి కొండారెడ్డి, అధ్యక్ష, కార్యదర్శులు, టెక్నీషియన్ హరీష్ తదితరులు పాల్గొన్నారు.

నిరాశ్రయులకు అన్నదానం

విశాలాంధ్ర-బద్వేల్ : ఆరోగ్య భారత్ ఫౌండేషన్ సభ్యుడు విశ్వనాధ్ రెడ్డి, శారదల పెళ్లి సందర్భంగా ఆదివారం బద్వేల్ పట్టణంలోని తెలుగు గంగ కాలనీలో ఉండే ఆనంద నిలయం నిరాశ్రయుల వసతి గృహంలో ఉండే నిరాశ్రయులకు అన్న దాన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సంద ర్భంగా ఆరోగ్య భారత్ ఫౌండేషన్ అధ్యక్షులు రహీం మాట్లా డుతూ సంస్థ స్థాపించిన అనతి కాలంలోనే అనేక సేవా కార్యక్రమాలు చేశామని, రాబోయే రోజుల్లో కూడా ఇంకా సేవా కార్యక్రమాలు కొనసాగిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో సంస్థ సభ్యులు మరియు విశ్వనాథరెడ్డి బంధువులు రామ సుబ్బారెడ్డి, వెంకటసుబ్బారెడ్డి, రాజశేఖర్ రెడ్డి, శివమ్మ, రవి కుమార్‌రెడ్డి, సాంబశివారెడ్డి, గంగాధర్, గురురెడ్డి పాల్గొన్నారు.

జనవిజ్ఞాన వేదిక జిల్లా మహాసభలు విజయవంతం

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : కడప జిల్లా జనవిజ్ఞాన వేదిక మహా సభలు జమ్మలమడుగు లోని శాఖా గ్రంథాలయం మీటింగ్ హాలులో 27.08.2023 న విజయవంతంగా నిర్వహించ బడ్డాయని జనవిజ్ఞాన వేదిక జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు బాల బయన్న , వెంకటేశ్వర్లు తెలియ చేశారు. ఈ కార్యక్రమము యోగివేమన యూనివర్సిటీ ప్రొఫెసర్ వెంకట రామిరెడ్డి జాతీయ జెండా ఆవిష్కరణ, జనవిజ్ఞాన వేదిక సీనియర్ నాయకులు వెంకటేశ్వర్లు వెంకటేశ్వర్లు జనవిజ్ఞాన వేదిక జెండా ఆవిష్కరణతో మహాసభలు ప్రారంభం మయ్యాయి. ప్రారంభ సమావేశంలో పశ్చిమ రాయలసీమ గ్రాడ్యుయేషన్ మాజీ యం.ఎల్.సి గేయానంద్, వైవీయూ ప్రొఫెసర్ వెంకట రామిరెడ్డి, కడప ఆర్ట్సు కళాశాల లెక్చరర్ డాక్టర్ కల్పన 17 వ మహాసభల నుద్దేశించి, సైంటిఫిక్ టెంపర్ గురించి ప్రసంగించారు. సైన్స్ అంటే ఏమిటి? శాస్త్రీయ దృక్పథం అంటే ఏమిటి? అనే విషయాలు చర్చించారు. సైంటిఫిక్ గా మనం చంద్రయాన్ 3 ని మనం విజయ వంతంగా ప్రయోగించడం దానిచుట్టూ మూఢనమ్మకాలు అల్లడము దురదృష్టకర మన్నారు. నేటి కాలంలో జనవిజ్ఞాన వేదిక లాంటి సంస్థల ప్రాధాన్యత ,అవసర ము ఎక్కువగా వున్నదని అన్నారు. ఈ కార్యక్రమంలో జనవిజ్ఞాన వేదిక రాష్ట్ర అధ్యక్షులు రాజశేఖర్ రాహుల్, వేదిక రాష్ట్ర నాయకులు తవ్వా సురేష్, రాష్ట్ర కమిటీ సభ్యులు ఏడి దేవదత్తం, జిల్లా ఉపాధ్యక్షులు శ్రీరాములు, సుజన్ కుమార్, హన్నా ఎస్తేర్, వివిధ మండల జిల్లా నాయకులు సునీత, కామేశ్వరమ్మ, పి.కిరణ్, యూత్ నాయకులు కిరణ్, శివరాం, నంగా రాజేష్, డా.చక్రదర్, ప్రొద్దుటూరు సునీత, మురుకూటి సూర్యనారాయణ రెడ్డి, సుప్రదీప్ తదితరులు పాల్గొన్నారు.

నిత్యం ప్రజల మనిషి అవినాష్ రెడ్డి

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : నిత్యం ప్రజలతో మమేకమై ప్రజా సమస్యలు తెలుసుకుంటూ వాటిని పరిష్కరించేందుకు కృషి చేస్తూ ప్రజల మన్ననలు పొందుతున్న అవినాష్ రెడ్డి ఇలాంటి పుట్టినరోజులు ఎన్నో జరుపుకోవాలని కోరుకుంటూ యువ నాయకులు అన్నారు. ఆదివారం కడప నగరంలోని ఏడు రోడ్ల కూడలి వద్ద పవర్ అల్తాఫ్ ఏర్పాటుచేసిన ఎంపీ అవినాష్ రెడ్డి జన్మదిన వేడుకల్లో ఆయన మాట్లాడుతూ మా నాయకుడు ఎంపీ అవినాష్ రెడ్డి వేడుకలను కడప నగర ప్రైవేట్ ఎలక్ట్రికల్ వర్క్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేయడం సంతోషంగా ఉందన్నారు. ఎప్పుడైనా ఏ సమస్య వచ్చినా మా నాయకుడు ఎంపీ అవినాష్ రెడ్డి ప్రజలను తీసుకొని పోతే వెంటనే పరిష్కారం అయ్యేందుకు ఆయన కృషి చేస్తున్నాడని అన్నారు. ఈ కార్యక్రమంలో సోషల్ వెల్ఫేర్ బోర్డు చైర్మన్ పులి సునీల్ కుమార్, డాక్టర్ సోహాల్ అహ్మద్, నగర అధ్యక్షులు నరేంద్ర కుమార్, నగర ప్రధాన కార్యదర్శి మల్లికార్జున, కార్యదర్శి శివారెడ్డి, కార్యవర్గ సభ్యులు, సుబ్బారెడ్డి, రాజశేఖరెడ్డి, ఆలీ అక్బర్, మున్నా, బాలకృష్ణారెడ్డి, మహిళ నాయకురాలు తెలుగు పులి వెంకటసుబ్బమ్మ, మూలే సరస్వతి, కృష్ణవేణి, తదితరులు పాల్గొన్నారు.

ఎన్టీఆర్ యుగపురుషుడు

విశాలాంధ్ర-ఒంటిమిట్ట : నందమూరి తారకరామారావు జగమెరిగిన మహానటుడు అని ఆయన పేరుమీద వంద రూపాయల నాణేన్ని సోమవారం రాష్ట్రపతి ద్రౌపతిముర్ము విడుదల చేస్తున్నట్లు ఒంటిమిట్ట తెలుగుదేశం పార్టీ బీసీ నాయకుడు బోగా శంకరయ్య అన్నారు. ఆదివారం ఆయన విశాలాంధ్రతో మాట్లాడుతూ సినీ రంగంలోను రాజకీయ రంగంలోను ఎన్టీరామారావు చరిత్ర సృష్టించారని 1949లో మనదేశం ద్వారా చిత్రరంగంలోకి ప్రవేశించారు. అనంతరం ఆయన పెద్ద ఎత్తున సినీ రంగంలో మహానటుడు అయ్యారన్నారు. పల్లెటూరు, పాతాళభైరవి, మల్లేశ్వరి, పెళ్లిచేసిచూడు, చంద్రహాసం, మాయాబజార్, భూకైలాస్, వెంకటేశ్వరమహత్మం, లవకుశ చిత్రాలలో నటించి ప్రేక్షకాదరణ పొందాయి. టీడీపీ అధికారంలోకి వచ్చాక అనేక పథకాలు ప్రవేశపెట్టిన ఘనత టీడీపీకే దక్కుతుందన్నారు. కూడు, గూడు గుడ్డ అనే టీడీపీ విధానమన్నారు. పేదలకు రూ.2ల బియ్యం పథకం ప్రవేశపెట్టా రని సంపూర్ణ మద్యనిషేధం వహించిన ఘనత ఎన్టీఆర్‌కే దక్కుతుందన్నారు. అనంతరం టీడీపీని చంద్రబాబు ఆధ్వర్యంలో అంచెలంచెలుగా ఎదిగి పార్టీని కాపా డుకుంటున్న చంద్రబాబు నాయుడును తిరిగి 2024 ఎన్నికల్లో ముఖ్యమంత్రిని చేయాల్సిన బాధ్యత మనపై ఉందని అప్పుడే మనరాష్ట్రం సుభిక్షంగా ఉంటుందన్నారు.

గొప్ప మానవతావాది పాణ్యం యర్రమునిరెడ్డి: ఎమ్మెల్యే రాచమల్లు



విశాలాంధ్ర-ప్రొద్దుటూరు: ప్రజాసేవే లక్ష్యంగా పనిచేస్తూ నిత్యం అభివృద్ధి సాధించాలన్న కాంక్ష కలిగిన గొప్ప మానవతావాది మాజీ ఎమ్మెల్యే పాణ్యం యర్ర మునిరెడ్డి అని ఎమ్మెల్యే రాచమల్లు ప్రసాద్‌రెడ్డి కొనిఆడారు. ఆదివారం వైఎం ఆర్ కాలనీ వద్ద పాణ్యం యర్ర మునిరెడ్డి విగ్రహాన్ని ఎమ్మె ల్యే రాచమల్లు ప్రసాద్‌రెడ్డి, శాసనమండలి సభ్యులు పొన్నపురెడ్డి రామసుబ్బారెడ్డి, గంగుల ప్రభాకర్‌రెడ్డి లు ఆవిష్కరిం చారు. అనంతరం ఏర్పాటుచేసిన సభలో ఎమ్మెల్యే రాచమల్లు ప్రసాద్‌రెడ్డి మాట్లాడుతూ ప్రొద్దుటూరు గడ్డపై పెట్టిన పాణ్యం యర్రమునిరెడ్డి 3సార్లు మున్సిపల్ చైర్మెన్‌గా, ఒక్కసారి శాసనసభ్యునిగా ఎన్నికై ఈ ప్రాంత అభివృద్ధి కోసం నిరంతరం శ్రమించిన దార్శనీకుడని అన్నారు. ప్రొద్దుటూరులో పాలిటెక్నిక్ కాలేజి ఏర్పాటుచేసి 1962నాటికి పూర్తి చేసి శాసనసభ్యుని హెూదాలో ప్రారంభించారన్నారు. 1956లో ఓరియంటల్ గిర్వాణీ స్కూల్, కశెట్టి హైస్కూల్, నామా ఎరికలయ్య స్కూల్, పండిట్ విద్యాన్ ట్రైనింగ్ కాలేజి, ఎస్సీఎస్‌ఆర్ ప్రభుత్వ డిగ్రీ కాలేజిని శాసనసభ్యుని హెూదాలో ప్రారంభించా రన్నారు. శాసనమండలి సభ్యులు పి.రామసుబ్బారెడ్డి మాట్లాడుతూ పాణ్యం యర్రమునిరెడ్డి సేవలు మరువరానివి అన్నారు. శాసనమండలి సభ్యులు గంగుల ప్రభాకర్‌రెడ్డి మాట్లాడుతూ సేవలందించే వారిని నిరంతరం గుర్తుండిపోతాయ న్నారు. పాణ్యం యర్ర మునిరెడ్డి చేసిన సేవలు ఈ ప్రాంత ప్రజల కు గుర్తుండి పోయేలా చిరస్థాయిగా నిలిచిపోయాయన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మెన్ భీమునిపల్లె లక్ష్మీదేవి, ఆప్కాబ్ చైర్మెన్ మల్లెల ఝాన్సీరాణి, పోరెడ్డి నరసిం హారెడ్డి, వరికూటి ఓబుల్‌రెడ్డి, సౌరి సుభాష్‌రెడ్డి, నాగశేశారెడ్డి పాల్గొన్నారు.

ఎమ్మెల్యేకు సత్కారం: పాణ్యం యర్ర మునిరెడ్డి విగ్రహం ఆవిష్కరణకు విచ్చేసిన ఎమ్మెల్యే రాచమల్లు ప్రసాద్‌రెడ్డిని మాజీ కౌన్సిలర్ శౌరి సుభాష్ రెడ్డి శాలువాతో సత్కరించారు.

బస్సు యాత్రను విజయవంతం చేయండి

విశాలాంధ్ర- కడప రూరల్ : రాష్ట్రాన్ని రక్షించండి దేశాన్ని కాపాడండి అనే నినాదంతో చేపట్టిన బస్సు యాత్రను విజయ వంతం చేయాలని మహిళా సమాఖ్య జిల్లా ప్రధాన కార్యదర్శి బషీరున్నిసా పిలుపునిచ్చారు. ఇంటింటికి వెళ్లి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలతో ప్రజలు పడుతున్న కష్టాలను వివరించారు. నరేంద్ర మోడీ ప్రభుత్వము అధికారంలో వచ్చినప్పటి నుండి మతకలహా లను రెచ్చగొట్టడం మొదలుపెట్టి రెండవ సారి అధికారంలోకి వచ్చి రైతులకు నల్ల చట్టాలు తీసుకొని వచ్చి రైతుల మరణాలకు కారణమైందన్నారు. మహిళలపై మానభంగాలు జరుగుతున్న వారికి చీమకుట్టినట్టు కూడా లేదన్నారు. రాష్ట్ర ప్రభుత్వము నవరత్నాల పేరుతో అప్పులు చేసి చాలామంది ఖాతాలలో డబ్బులు వేసి ఏపీని అప్పుల ఊబిలో దించిందన్నారు. విభజన చట్టాల హామీ తీసుకొని రావడంలో పూర్తిగా విఫలమైందన్నారు. కడప జిల్లాకు ఉక్కు ఫ్యాక్టరీ తీసుకొని వస్తే యువతకు మహిళలకు ఉపాధి దొరుకుతుందంటే కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఎత్తడం లేదు జగన్ జనం కష్టాలతో అల్లాడుతున్నా రు. ఉద్యోగ ఉపాధి కోసం పరిశ్రమలు తీసుకొని రండి అందు కోసమే సిపిఐ ఈ బస్సు యాత్రను శ్రీకాకుళం నుండి తిరుపతి వరకు 17వ తేదీ నుండి మొదలుకొని ఎనిమిదవ తేదీ వరకు జరుగుతుందని అధిక సంఖ్యలో ప్రజలు పాల్గొని విజయవంతం చేయాలని ఏపీ మహిళా సమాఖ్యగా కోరుకుంటు న్నామన్నారు. ఈ కార్యక్రమంలో బిబి మున్ని, లక్ష్మి, విజయ, సిరాజ్ పాల్గొన్నారు.

లోకేష్‌ను కలిసిన లక్ష్మీ రెడ్డి

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : తెలుగు దేశం పార్టీ నాయకులు నారా లోకేష్‌ను కడప నియోజకవర్గ సీనియర్ నాయకులు అల్లం ఖాన్ పల్లె లక్ష్మీ రెడ్డి కుటుంబ సభ్యులు తెలుగుదేశం పార్టీ నాయకులు నారా లోకేష్ ను ఆదివారం పశ్చిమగోదావరి జిల్లా చింతలపూడి నియోజకవర్గం లోని విడిది కేంద్రంలో లక్ష్మీ రెడ్డి కుటుంబ సభ్యులు కలిసి కడప నియోజకవర్గ రాజకీయ పరిస్థితు లను చర్చించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భవిష్యత్తు రాష్ట్రంలో ప్రజలు వైసిపి ప్రభుత్వంతో విసిగిపోయారని ఎప్పుడు ఎన్నికలు వచ్చినా ప్రజలు ఓడించేందుకు సిద్ధంగా ఉన్నారని అన్నారు. రాష్ట్రంలో ఎక్కడ చూసినా అవినీతి భూకబ్జాలు ఎక్కువ అయ్యాయని తెలిపారు. ఈ సందర్భంగా తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు లక్ష్మి రెడ్డి మాట్లాడుతూ సంక్షేమాల పేరుతో రాష్ట్రంలో అవినీతి రాజ్యమేలే విధంగా ఉందన్నారు. ఒకపక్క సంక్షేమం ఇస్తున్నట్లు చూపుతూ మరోపక్క రాష్ట్ర సంపాదన దోచేస్తున్నారని అన్నారు. ఇచ్చేది గోరంత దోచేది కొండంత అనే విధంగా రాష్ట్రంలో పరిపాలన జరుగుతుందని తెలిపారు. ఇప్పటికీ రాష్ట్రంలో నిత్యవసర సరుకులు ప్రజలకు అందనంత దూరంగా వెళుతున్నాయని అన్నారు. కట్టడి చేయడంలో రాష్ట్ర ప్రభుత్వం వైఫల్యం చెందిందని తెలిపారు. సామాన్య ప్రజలకు ఇసుక దొరకడం కష్టంగా మారిందన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సింగిల్ విండో ప్రెసిడెంట్ మన్మోహన్ రెడ్డి, పాల్గొన్నారు.

పుష్పగిరి గిరిప్రదక్షిణ కార్యక్రమం

విశాలాంధ్ర- ఒంటిమిట్ట : పుష్పగిరి గిరిప్రదక్షిణ కార్యక్రమంలో భాగంగా ఒంటిమిట్ట మండల ములోని పలు గ్రామాలలో పుష్పగిరి క్షేత్ర ధర్మ పరిరక్షణ కమిటీ సభ్యులు పాల్గొన్నారు. భారవి మాట్లాడుతూ పుష్పగిరి పీఠాధిపతుల వారి ఆధ్వర్యంలో సరిగ్గా ఆరు నెలల కిందట మార్చి ఒకటో తారీకు 2023 (01.03. 2023)న పుష్పగిరి గిరి ప్రదక్షణ కార్యక్రమం ప్రారంభమై యిందని, అప్పటినుంచి ప్రతి పౌర్ణమికి వేలాదిమంది భక్తులు పుష్పగిరి గిరిప్రదక్షిణలో పాల్గొంటూ తమ మొక్కులు చెల్లించుకుం టున్నారని దానిలో భాగంగానే ఒంటిమిట్ట మండలము పరిసర గ్రామాలలో గిరి ప్రదర్శన యొక్క ప్రాముఖ్యతను తెలియజేయడా నికి ఇక్కడికి వచ్చామని తెలిపారు. అదేవిధంగా ఈనెల 31వ తారీకున వచ్చే పౌర్ణమికి అన్ని గ్రామాల ప్రజలు పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఒంటిమిట్ట మండల బీజేపీ మండల అధ్యక్షుడు శివరాజు, సేన సభ్యులు రత్నం, సునీల్, సత్య నారాయణ గాంధీ, భాస్కర, వరప్రసాద్, రమేష్, యువ రచయిత శ్రీను పాల్గొన్నారు.

అట్టహాసంగా అవినాష్‌రెడ్డి జన్మదిన వేడుకలు

విశాలాంధ్ర- పులివెందుల: పులివెం దుల నియోజకవర్గ వ్యా ప్తంగా ఆదివారం కడప ఎంపీ వైఎస్ అవినాష్‌రెడ్డి జన్మదిన వేడుకలు వైసీపీ శ్రేణులు అట్టహాసంగా నిర్వహిం చారు. ఈ సందర్భంగా అన్నిచోట్లా కకకట్ చేసి సంబరాలు జరుపు కున్నారు. అవినాష్‌రెడ్డి మరెన్నో జన్మదిన వేడుకలు జరుపుకోవాలని ఆకాంక్షిస్తూ ఆయనకు దీర్ఘాయురారోగ్యాలు ప్రసాదించాలని కోరారు.

మార్కెట్‌యార్డ చైర్మన్ చిన్నప్ప ఆధ్వర్యంలో: స్థానిక మార్కెట్‌యార్డు ఆవరణంలో చైర్మన్ గోటూరు చిన్నప్ప ఆధ్వర్యంలో కడప ఎంపీ వైఎస్ అవినాష్‌రెడ్డి పుట్టిన రోజు వేడుకలను ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిధిలుగా విచ్చేసిన వైసీపీ మున్సిపల్ ఇన్‌చార్జి వైఎస్ మనోహర్‌రెడ్డి, మున్సిపల్ చైర్మన్ డాక్టర్ వరప్రసాద్, పౌరసరఫరాశాఖ డైరెక్టరు హాలు గంగాధర్‌రెడ్డిలు కేక్‌కట్ చేశారు. ఈ సందర్భంగా సర్వమత ప్రార్థనలు నిర్వహించి అవినాష్‌రెడ్డిని ఆశీర్వదించారు. అవినాష్‌రెడ్డి జనంమెచ్చిన జననేతగా అభివర్ణించారు. అలాగే పట్టణ పరిధిలో పునర్‌నిర్మిస్తున్న ఆంజనేయస్వామి ఆలయానికి చిన్నప్ప రూ.50వేలు విరాళం అందించారు. కార్యక్రమంలో కౌన్సిలరు కిశోర్, మాజీ కౌన్సిలర్ కోళ్ల భాస్కర్, కో ఆప్షన్ మెంబరు చంద్రమౌళి, ఈశ్వర్‌రెడ్డి సూరి, సిద్దయ్య, పద్మనాభరెడ్డి, మస్తాన్ సుకూర్, రఫీ, కార్తీక్, అక్రమ్ సిబ్బంది, వైసీపీ కార్యకర్తలు పాల్గొన్నారు.

ప్రభుత్వ ఆసుపత్రిలో: స్థానిక ప్రభుత్వాసుపత్రిలో ఆదివారం కడప ఎంపీ వైఎస్ అవినాష్‌రెడ్డి పుట్టిన రోజును పురస్కరించుకుని రోగులకు పండ్లు, బ్రెడ్లు పంపిణీ చేశారు. అవి నాష్‌రెడ్డి జన్మదిన వేడుక లను పురస్కరించుకుని కేక్‌కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. కార్యక్ర మంలో మాజీ కౌన్సిలర్ కోళ్ల భాస్కర్, వైసీపీ నాయకులు టెంకాయల రాము, సూరి తదితరులు పాల్గొన్నారు.

సీఎం క్యాంపు కార్యాలయంలో: పట్టణ పరిధిలోని బాకరాపురంలోని ముఖ్యమంత్రి క్యాంపు కార్యాలయంలో ఆదివారం 4వ వార్డు కౌన్సిలరు పార్నపల్లె కిశోర్ ఆధ్వర్యంలో కడప ఎంపీ వైఎస్ అవినాష్‌రెడ్డి జన్మది వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భం గా ముఖ్య అతిధిలుగా విచ్చేసిన వైసీపీ మున్సిపల్ ఇన్‌చార్జి వైఎస మనోహర్‌రెడ్డి, మున్సిపల్ చైర్మన్ డాక్టర్ వరప్రసాద్, పౌరసరఫరాశాఖ డైరెక్టరు హాలు గంగాధర్‌రెడ్డి, మార్కెట్‌యార్డు కమిటీ చైర్మన్ చిన్నప్ప, ఎంపీ అవినాష్‌రెడ్డి వ్యక్తిగత కార్యదర్శి రాఘవరెడ్డిల చేతుల మీదుగా వృద్దులకు, వికలాంగులకు దుస్తులను పంపిణీ చేశారు. కార్యక్రమంలో కౌన్సిలర్లు కోడి రమణ, సిద్దయ్య, ఖాదర్‌బాష, రంగనాయకులు, గుల్జార్, రాజశేఖర్‌రెడ్డి, కో ఆప్షన్ మెంబరు చంద్రమౌళి, కాంతమ్మ, వైసీపీ నాయకులు వెంకటసుబ్బయ్య, వీరారెడ్డి, పద్మనాభరెడ్డి, రసూల్, సంపత్, కృష్ణమూర్తి, మునీంద్రా, గంగరాజు, వెంగముని, హరి, నూర్‌బాషా ఫకురుద్దీన్, పార్నపల్లె చరణ్‌కుమార్, నాగరాజు, బాలయ్య, మెకానిక్ శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

లింగాలలో: లింగాలలో ఆదివారం కడప ఎంపీ వైఎస్ అవినాష్‌రెడ్డి జన్మదిన వేడుకలు ఎంపీపీ రమాదేవి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. అలాగే అంబక పల్లె గ్రామంలో వైసీపీ నాయ కుడు బాబురెడ్డి ఆధ్వర్యంలో అవినాష్‌రెడ్డి పుట్టినరోజును పురస్కరించుకుని ప్రజా వైద్యశిబిరం ఏర్పాటు చేశారు. అలాగే అన్నదాన కార్యక్రమం కూడా నిర్వహించారు.

వేంపల్లెలో: వేంపల్లెలో ఆదివారం కడప ఎంపీ వైఎస్ అవినాష్‌రెడ్డి పుట్టిన రోజు వేడుకలు ఘనంగా నిర్వహిం చారు. ఈ సంద ర్భంగా కేక్‌కట్ చేసి సంబరా లు జరుపుకున్నారు. వైసీపీ మం డల కన్వీనరు చం(ఓబుల రెడ్డి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో వైసీపీ నాయ కులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

విశాలాంధ్ర
అన్నమయ్య జిల్లా

నూతన వధూవరులను ఆశీర్వదించిన కిరణ్ కుమార్ రెడ్డి

విశాలాంధ్ర-పీలేరు:- అన్నమయ్య జిల్లా వాల్మీకిపురం మండలం మూరే వాండ్ల పల్లి మాజీ సర్పంచ్ సురేష్ కుమార్ రెడ్డి ఇంటికి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి,బిజెపి జాతీయ కార్యవర్గ సభ్యులు నల్లారి కిరణ్ కుమార్ రెడ్డి ఆదివారం మధ్యాహ్నం చేరుకొన్నారు.మాజీ సర్పంచ్ సురేష్ కుమార్ రెడ్డి కుమారుడి వివాహం ఇటీవల జరగడంతో ఆయన నవ వధూ వరులను ఆశీర్వదించారు.నల్లారి కిరణ్ కుమార్ రెడ్డి మూరే వాండ్ల పల్లికి రాకతో పార్టీలకు అతీతంగా, ఎలాంటి రాజకీయాలకు సంబంధం లేకుండా, రాష్ట్ర రెడ్డి సంక్షేమ సంఘం అధ్యక్షుడు పులి సత్యనారాయణరెడ్డి, నిరంజన్ రెడ్డి మర్యాద పూర్వకంగా కలిశారు. ఈకార్యక్రమంలో రెడ్డి సంక్షేమ సంఘం నాయకులు రాజారెడ్డి, ఓబుల్ రెడ్డి,శేష్ కుమార్ రెడ్డి, ఉదయ్ కుమార్ రెడ్డి, ద్వారక నాదరెడ్డి,భాస్కర్ రెడ్డి,పురుషోత్తంరెడ్డి తదితరులుపాల్గొన్నారు.

ప్రార్థనకు ఆటంకం కలిగిస్తున్న 8 మంది బహిష్కరణ

విశాలాంధ్ర - రైల్వేకోడూరు : మండల కేంద్రంలోని టోల్ గేట్ వద్ద ఉన్న ఎస్ఎల్‌సి చర్చిలో ప్రతి ఆదివారం ప్రార్థనకు ఆటంకం కలిగిస్తున్న రాజారత్నం, సంతోష్, వినోలియా, ప్రభాకర్, విజయభాస్కర్, సాల్ మన్, భాను, చంద్రపాల్ మొత్తం 8 మందిని క్రమశిక్షణ చర్యల కింద సంఘం నుండి 4 సంవత్సరాల పాటు బహిష్కరించామని ఫాస్టర్ పసల ప్రభాకర్, ఛైర్మన్ సిహెచ్ విజయఖన్నా ఆదివారం పాత్రికేయులకు తెలిపారు.

నూతన వధూవరులను ఆశీర్వదించిన చమర్తి

విశాలాంధ్ర -సుండుపల్లె : సుండుపల్లి మండలం, చిన్న గొల్లపల్లే పంచాయితీ, చిన్న గొల్లపల్లే వాస్తవ్యులు తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు రెడ్డిచెర్ల వెంకటయ్య ఆహ్వానం మేరకు వారి స్వగృహం నందు ఏర్పాటు చేసిన వివాహ సారె సాంగ్యము నకు హజరై వరుడు వెంకటేసు, వదువు శ్రీలత అను నూతన వధూవరులను ఆశీర్వదించి వివాహ శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం వారిచ్చిన విందు కార్యక్రమం లో పాల్గొనడం జరిగింది. ఆయన వెంట సానిపాయ మాజీ సర్పంచ్ నేతి వెంకటరమణ, తెలుగుయువత జిల్లా కార్యదర్శి నేతి రమేష్ భాబు, సుధాకర, గుగ్గిల్ల వెంకటయ్య పలువురు నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొనడం జరిగినది.

ఉరి వేసుకొని వ్యక్తి మృతి

విశాలాంధ్ర- రామాపురం : మండ లంలోని కల్పనా యుని చెరువు పంచా యతీ గాల్లం గుండ్ల పల్లి హరిజనవాడకు చెందిన సిరిపురి జనార్ధన(42) అనే వ్యక్తి అనారోగ్యం తో ఉరివేసుకుని కడప రిమ్స్ లో మృతి చెందినట్లు ఎస్ఐ కొండారెడ్డి తెలిపారు. పోలీసులు కథనం మేరకు వివరాలు ఇలా ఉన్నాయి. సంబేపల్లి మండలం గుది యాండ్లపల్లి గ్రామం కు చెందిన జనార్ధన కొన్ని సంవత్స రాల క్రితం రామాపురం మండలం గాలం గుండ్ల పల్లె హరిజనవాడలో వివాహం చేసుకున్నాడు. తను అత్తగా రింటి ఊర్లోనే నివాసం ఉంటున్నాడు. గత నాలుగు సంవత్సరాలుగా తనకు గుండెజబ్బుతో తీవ్రంగా ఇబ్బంది పడేవాడని కుటుంబ పోషణ జరుపుకోలేక మనస్పర్ధము తో ఈనెల 25వ తేదీన ఇంటి వద్ద ఉరి వేసుకున్నాడు. వెంటనే ఆయన భార్య పార్వతి కిందకు దించి తీవ్ర గాయాలతో ఉన్న తన భర్తను చికిత్స నిమిత్తం కడప 108 వాహనంలో తరలించారు. అక్కడ చికిత్స పొందు తూ ఆదివారం తెల్లవారుజామున మృతి చెందినట్లు ఎస్సై కొండారెడ్డి తెలిపారు. మృతునికి భార్య ముగ్గురు ఆడపిల్లలు ఉన్నారు. శవపరీక్ష నిమిత్తం బంధువులకు అప్పగించి మృతుని భార్య ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ కొండారెడ్డి తెలిపారు.

ఏఐఎస్ఎఫ్ నూతన మండల కమిటీ ఎన్నిక

విశాలాంధ్ర -రామసముద్రం: అఖిల భారత విద్యార్థి సమాఖ్య ఏఐఎస్ఎఫ్ రామసముద్రం మండల ముఖ్య కార్యకర్తల సమావేశం ఆదివారం స్థానిక జూనియర్ కళా శాలలో జరి గింది. అన్నమయ్య జిల్లా సహా య కార్య దర్శి సురేష్, నియోజకవర్గ కార్యదర్శి మాధవ్ హాజర య్యారు. వారు మాట్లాడుతూ స్వాతంత్రం మా జన్మ హక్కు అంటూ తల్లి పొత్తులలోని పిడికిలు బిగించి భారతదేశ స్వాతంత్రం కోసం పోరాటం చేసినటువంటి ఏకైక విద్యార్థి సం ఘం అఖిల భారత విద్యార్థి సమాఖ్య అని అన్నారు. నాటి నుంచి నేటి వరకు అలుపెర గని పోరాటాలు చేసి విద్యార్థుల హక్కుల కోసం ఎంతోమంది విద్యార్థి నాయకులు తమ ప్రాణాలు సైతం లెక్క చేయకున్నా హక్కులు సాధించి నటువంటి ఘనత మన అఖిల భారత విద్యార్థి సమాఖ్య దేనని వారన్నారు. మండల ఉపాధ్యక్షులుగా రాజేష్ శ్రీనివా సులు వంశీ, సహాయ కార్యదర్శిలు వెంకటేష్, సురేష్, కోశా ధికారి సుదర్శన్ ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు వెల్లడించారు.

ఇండియన్ లేబర్ పార్టీ ఉమ్మడి జిల్లా అధ్యక్షులుగా లింగం నాగేశ్వరరావు

విశాలాంధ్ర - రాజంపేట: ఇండియన్ లేబర్ పార్టీ ఉమ్మడి జిల్లా అధ్యక్షులుగా అన్నమయ్య జిల్లా రాజంపేటకు చెందిన లింగం నాగేశ్వరరావును ఏకగ్రీ వంగా ఎన్ను కోవడం జరిగిందని జాతీయ అధ్యక్షులు మద్దు అంకయ్య, మాల మహానాడు ఐక్యవేదిక రాష్ట్ర అధ్యక్షులు గుర్రం రామారావు ఆదివా రం ఒక ప్రకటనలో తెలిపారు. అనంతరం విజయవాడ అంబేద్కర్ సెంటర్లో ఇండియన్ లేబర్ పార్టీ ఆధ్వర్యంలో దళిత సంక్షేమ పథకాలు పునరుద్దరించాలని కోరుతూ డిమాం డ్ చేస్తూ రాష్ట్ర రాష్ట్రస్థాయి ఇండియన్ లేబర్ పార్టీ ధర్నా కార్యక్ర మంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన ఇండియన్ లేబర్ పార్టీ ఉమ్మడి జిల్లా అధ్యక్షులు లింగం నాగేశ్వరరావు మాట్లాడుతూ తన మీద నమ్మకం తో అధ్యక్షులుగా నియమించినందుకు కృతజ్ఞతలు తెలిపారు.

ఎమ్మెల్యేల్లో సర్వే...గుబులు..!

నియోజకవర్గాలవారీగా అధినేత నివేదికలు- తటస్థ, మధ్య తరగతి ఓటర్ల అభిప్రాయసేకరణ
గెలిచే అభ్యర్థుల కోసం అన్వేషణ- రాజంపేట వైఎస్సార్సీపీలో అంతర్మథనం

విశాలాంధ్ర -రాజంపేట: రానున్న 2024 ఎన్నికలను అధికార పార్టీ, ప్రతిపక్ష పార్టీలు గెలుపే లక్ష్యంగా వ్యూహాత్మకంగా అడుగులు వేస్తూ ముందుకు సాగుతున్నారు. మారుతున్న రాజకీయ సమీకరణాలను ఎప్పటికప్పుడు విశ్లేషణ చేసుకొని పావులు కదుపుతున్నారు.అధికార వైఎస్ఆర్సిపి ఎమ్మెల్యేలలో సర్వే గుబుల మొదలైంది. ఎన్నికలకు ఇంకా 8 నెలల సమయం మిగిలి ఉండగానే పార్టీ అధినేత జగన్ గెలుపు గుర్రాల అన్వేషణలో అభ్యర్థుల ఎంపికపై కసరత్తు చేస్తున్నట్లు పార్టీ వర్గాల సమాచారం.ఉమ్మడి కడప జిల్లాలో 15 నియోజక వర్గాలు ఉన్నప్పటికీ, 2019 ఎన్నికల్లో 10 నియోజక వర్గాల్లో వైసీపీ క్లీన్ స్వీప్ చేసి ఆధిపత్యం కనబర్చింది. అయితే అధికారం చేపట్టి నాలుగు సంవత్సరాలు గడిచిపోవడంతో రాజకీయ సమీకరణలు మారుతున్నాయి. నియోజకవర్గాల్లో వర్గ విభేదాలు, పదవులు వరించక అసంతృప్తులు, ఆధిపత్య పోరులతో పార్టీ సతమతమవు తోంది. కొన్ని నియోజకవర్గాల్లో అయితే బాహా..బాహిగానే రోడ్డెక్కి తమ అంగబలాన్ని నిరూపిం చుకుం టున్నారు. ఉమ్మడి జిల్లాలోని పలు నియోజక వర్గాల్లో సిట్టింగ్ పనితీరుపై అధినేత జగన్ ఆగ్రహంగా ఉన్నట్లు సమాచారం. ఇప్పటికే రెండు, మూడు సార్లు ఎమ్మెల్యేలను పిలిపించి పనితీరు మార్చుకోకపోతే తాను చేయగలిగింది ఏమీలేదని హెచ్చరించారు. అయినా కొందరు సిట్టింగ్లో ఏ మాత్రం మార్పు కనిపించకపోగా పనితీరులో మరింత వెనుకబడి పోతున్నట్లు ఆయన నివేదికల్లో వెల్లడైనట్లు తెలుస్తోంది. రాజంపేట పార్లమెంట్ పరిధిలోని రాజంపేట, రైల్వే కోడూరు, రాయచోటి, తంబళ్లపల్లి, పీలేరు, మదనపల్లె, పుంగనూరు, కడప పార్లమెంట్ పరిధిలోని కడప, పులివెందల, వేంపల్లి, పొద్దుటూరు, జమ్మలమడుగు, బద్వేల్, కమలాపురం, ఎర్రగుంట్ల నియోజకవర్గాల్లో వైసీపీ సొంత పార్టీ ఎమ్మెల్యేల పనితీరుపై ఐ ప్యాక్ తో పాటు వివిధ మార్గాల ద్వారా సమాచారం సేకరిస్తోంది. ఇక వచ్చే ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా టీడీపీ అడుగులు వేస్తోంది. గెలుపు గుర్రాల కోసం అన్వేషణ సాగిస్తోంది. మరికొన్ని సర్వే సంస్థల పేరిట సోషల్ మీడియాలో చక్కర్లు కొడుతున్నాయి. షెడ్యూలు ప్రకారం అయితే 2024లో సార్వత్రిక ఎన్నికలు జరగాల్సి ఉంది. అయితే జగన్ ముందస్తు ఎన్నికలకు వెళ్లడం క్యాబినెట్ సమావేశంలో తేల్చిచెప్పారు. ఎన్నికలు సమీపిస్తున్న నేపథ్యంలో సిట్టింగ్ పనితీరు మార్చుకోవాలని అల్టిమేటమ్ జారీ చేసినట్లు సమాచారం.

అధికార పార్టీలో అంతర్మథనం..

2024లో జరిగే సార్వత్రిక ఎన్నికలకు వైసీపీ సిట్టింగ్ ఎమ్మెల్యేలను కొనసాగిస్తుందా.. లేక మారుస్తుందా తిరిగి వచ్చే ఎన్నికల్లో బరిలో ఉండేది ఎవరని అన్ని వర్గాల్లో చర్చ నడుస్తోం ది. ప్రధానంగా రాజంపేట రాజకీయం రసవత్తంగా మారు తోంది. సిట్టింగ్ ఎమ్మెల్యే మేడా మల్లికార్జున రెడ్డి పై ప్రజల్లో వ్యతిరేకత పెరిగిందని ఊహాగానాలు వ్యక్తమవు తున్నాయి. గతంలో ఎమ్మెల్యేకి వ్యతిరేకంగా పట్టణంలో పోస్టర్లు కలహలం రేపాయి అని చెప్పడంలో సందేహం లేదు. 2019లో జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో ఉమ్మడి కడప జిల్లాలోని 10 అసెంబ్లీ, రెండు ఎంపీ స్థానాలను వైఎస్ఆర్సిపి కైవసం చేసుకుంది. తరువాత జరిగిన సర్పంచ్, ఎంపీటీసీ, జడ్పీటీసీ, మున్సిపల్, కార్పొరేషన్ ఎన్నికల్లో వైసీపీనే వన్ సైడ్ స్థానాలను దక్కించుకుంది. సర్పంచ్ ఎన్నికల్లో కొన్ని నియోజకవర్గాల్లో టీడీపీ, జనసేన. మద్దతుదారులు గట్టి పోటీనిచ్చి గెలుపొందారు. ఏడాది క్రితం వరకూ జిల్లాలో వైసీపీకి ఎదురే లేదని భావించారు. అయితే ఇప్పుడు పరిస్థితి మారుతున్నట్లు ప్రజల నాడి, సర్వే సంస్థల ఫలితాలు చెబుతున్నాయి.

పనితీరును బట్టే వచ్చే ఎన్నికల్లో సీట్లు..

నియోజకవర్గాలలో నేతల పనితీరు బట్టే వచ్చే ఎన్నికల్లో సీట్లు ఉంటాయని సీఎం వైఎస్ జగన్ పదే పదే చెబుతున్నారు. జగన్ ఐ ప్యాక్ బృందంతో పాటు సొంతంగా చేసిన సర్వేలో జిల్లాలో కొన్ని చోట్ల తీవ్ర ప్రజా వ్యతిరేకత ఉన్నట్లు తెలిసిందని సమాచారం. నాలుగేళ్ళకే ప్రభుత్వంపై వ్యతిరేకత ఉన్నట్లు సర్వేలో వెల్లడవుతున్నట్లు తెలుస్తోంది. జగన్ సీఎం అయితే. ఉమ్మడి జిల్లాకు మహర్దశ పడుతుందని జనం భావించారు. వైఎస్ మార్క్ అభివృద్ధి జగన్ పాలనలోనూ ఉంటుందని అనుకున్నారు. అయితే ఈ నాలుగు సంవత్సరాల్లో జగన్ మార్క్ డెవల ప్మెంట్ లేదు. నవరత్నాలు మినహా అభివృద్ధి అటకెక్కింది. దీంతో పాటు బంగారు ధరలను తలపించేలా.. నిత్యావసర ధరలు పెరిగిపోవడం, పన్నులు బాదేయడం, రాజకీయ కక్ష సాధింపులు తటస్త, మధ్య తరగతి ఓటర్లను సైతం ఆలోచింపజేస్తున్నాయని అంటున్నారు. అలాగే భూకబ్జాలు, దౌర్జన్యాలు పెరిగిపోవడంతో ఓటర్లలో మార్పు వస్తున్నట్లు చెబుతున్నారు. ఇంకా ఎన్నికల సమయం 8 నెలలు ఉండడంతో అప్పటికి జిల్లా రాజకీయ ముఖచిత్రం మారే అవకాశం ఉందని రాజకీయ విశ్లేషకులు అంటున్నారు. సిట్టింగ్ ఎమ్మెల్యేల పై సర్వే చేస్తున్నట్లు తెలియడంతో వచ్చే ఎన్నికల్లో.. మా ఎమ్మెల్యేకు టికెట్ వస్తుందా, లేదా అంటూ వైసీపీ నేతలు, కార్యకర్తలు చర్చించుకోవడం కనిపిస్తోంది.

ఆలయాల నిర్మాణంతో సనాతన ధర్మం పెంపొందుతుంది

విశాలాంధ్ర-సంబేపల్లి : ఆలయాల నిర్మాణంతో సనాతన ధర్మం పెంపొందు తుందని వైఎస్ఆర్ సిపి రాయచోటి అన్నమయ్య జిల్లా అధ్యక్షుడు, ఎంఎల్ఏ శ్రీకాంత్ రెడ్డి అన్నారు. సంబేపల్లె మండలం నారాయణరెడ్డి గారిపల్లె గ్రామంలోని ముద్దినేని వడ్డెపల్లెలో జరిగిన మాతమ్మ ఆలయ ప్రారంభం, విగ్రహ ప్రతిష్టాపన మహోత్సవంలో ముఖ్య అతిథిగా శ్రీకాంత్ రెడ్డి పాల్గొన్నారు. కార్యక్రమనికి విచ్చేసిన శ్రీకాంత్ రెడ్డికి గ్రామస్తులు ఆత్మీయ స్వాగతం పలికి ఆయన చేత ప్రత్యేక పూజాది కార్యక్రమాలు నిర్వహింపచేసి తీర్థ ప్రసాదాలు అందించి దుశ్శాలువతో సత్కరించారు. ఈ సందర్భంగా శ్రీకాంత్ రెడ్డి మాట్లాడుతూ ఆధ్యాత్మిక చింతనను అలవర్చుకుని భక్తిభావం పెంపొందించుకోవా లన్నారు. అమ్మవారి దయతో వర్షాలు సంవృద్ధిగా కురిసి రైతులు, ప్రజలు సుభిక్షంగా ఉండాలని శ్రీకాంత్ రెడ్డి ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో డిసిసిబి డైరెక్టర్ సేత్ వెంకట రామిరెడ్డి, నియోజక వర్గ బిసి సెల్ కన్వీనర్ నాగరాజు యాదవ్, వండాడి సర్పంచ్ ముసల్ రెడ్డి, మాజీ సర్పంచ్ శంకర్ రాజు, మోటకట్ల సర్పంచ్ పలవలి అమరనాధ రెడ్డి, ఆంజనేయులు నాయుడు, భూషణ, తదితరులు పాల్గొన్నారు.

ఎంఎస్‌పి పీలేరు నియోజకవర్గ ఇన్‌చార్జిగా గండికోట వెంకటేష్ ఎంపిక

విశాలాంధ్ర-పీలేరు: మహా జననేత ఎమ్మార్పీఎస్, ఎం ఎస్ పి వ్యవస్థాపక జాతీయ అధ్యక్షులు మాన్యశ్రీ మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు మహాజన సోషలిస్ట్ పార్టీ నిర్మాణంలో భాగంగా అన్నమయ్య జిల్లా పీలేరు నియోజకవర్గం ఎం ఆర్ పి ఎస్ సీనియర్ నాయకులు గండికోట వెంకటేష్ ను మహాజన సోషలిస్ట్ పార్టీ (ఎం ఎస్ పి) పీలేరు నియోజకవర్గ ఇన్చార్జిగా నియమిస్తూ ఎం ఎస్ పి రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ వైకే విశ్వనాధ్ మాదిగ ఆదేశాలు జారీ చేశారు. నేటి నుండి పీలేరు నియోజకవర్గం లోని ఆరు మండలాలలో ఎం ఎస్ పి ని ప్రచారం నిర్మాణం చేయుటకు పూర్తి బాధ్యతలు అప్పగించడం జరిగిందని నియోజకవర్గంలోని ఎమ్మార్పీఎస్, ఎం ఎస్ పి నాయకులు మండల నాయకులు ఇన్చార్జులు వెంకటేష్ కు సహకరించి ఉద్యమాన్ని బలోపేతం చేసి మరింత ముందుకు తీసుకెళ్లేందుకు సమన్వయంగా ముందుకు రావాలని డాక్టర్ వైకే విశ్వనాథ్ మాదిగ తెలిపారు . ఈ సందర్భంగా ఎం.ఎస్.పి నియోజకవర్గ ఇన్చార్జిగా ఎంపికైన వెంకటేష్ మాట్లాడుతూ మహా జననేత మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు, ఎం ఎస్ పి రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ వైకే విశ్వనాథ్ మాదిగ సూచనల మేరకు మహా జన సోషలిస్ట్ పార్టీ మూల సిద్ధాంతమైన సామాజిక, ఆర్థిక, రాజకీయ, నాయాలను సాధించుటకు అన్ని వర్గాలను సమన్వయ పరుచుకుంటూ మహా జననేత మాన్యశ్రీ మందకృష్ణ మాదిగ బావ జాలమునకు కట్టుబడి నియోజకవర్గంలో బలమైన నిర్మాణాన్ని చేపట్టి అణగారిన వర్గాల సమస్యలపై తిరుగులేని పోరాటాలు చేస్తూ ఎస్సీ వర్గీకరణ లక్ష్యసాధనలో ముందుంటానని తెలిపారు .నాపై నమ్మకంతో నియోజకవర్గ బాధ్యతనాకు ఇచ్చినందుకు ఎం ఆర్ పి ఎస్, ఎం ఎస్ పి రాష్ట్ర , జిల్లా నాయకులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతూ నాకు సహకరించి నటువంటి నియోజకవర్గ, మండల స్థాయి నాయకులకు పేరుపేరునా కృతజ్ఞతలు తెలిపారు.

భక్తులతో కిటకిటలాడిన నల్ల గంగమ్మ తల్లి ఆలయం

విశాలాంధ్ర-సంబేపల్లి : శ్రీ దేవర రాయి నల్లగంగమ్మ తల్లి ఆలయం ఆదివారం భక్తులతో కిటకిటలాడింది. భక్తుల పాలిట కల్పవల్లి దేవర రాయి నల్లగంగమ్మ తల్లి ఆలయం మారుమోగుతోంది. వేకువ జామునుంచే భక్తులు అమ్మవారికి అభిషేకాలు, ప్రత్యేక పూజలు నిర్వహించారు. అమ్మవారికి కాయ కర్పూరం సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. ఆలయ ప్రాంగణం ఓం శక్తి ఆదిశక్తి పరాశక్తి నామ స్మరణలతో మార్మోగింది. స్థానికులతో పాటు పొరుగు జిల్లాల భక్తులు అమ్మవారిని దర్శించు కున్నారు. వచ్చిన భక్తులకు ఆలయ సిబ్బంది తీర్థప్రసాదాలు అందజేశారు.

అపూర్వం పూర్వ విద్యార్థుల సమ్మేళనం

విశాలాంధ్ర -రామసముద్రం: అపూ ర్వం పూర్వ విద్యార్థుల సమ్మేళనం ఎంతో అపురూ పంగా తాము చదువుకున్న పాఠశాలను గుర్తించుకొని 50 సంవత్సరాల తర్వాత తాము చదివిన పాఠశాలలో అందరూ కలుసుకొని పాత జ్ఞాపకాలు నెమరు వేసుకున్నారు. స్థానిక జిల్లా పరిషత్ హై స్కూల్లో 1969 -70 అలాగే 1970-71 సంవత్సరంలో పదవ తరగతి చదివిన విద్యార్థులు తాము తాము చదువుకున్న పాఠశాలకు ఏదో ఒక తమ వంతు సహాయం చేయాలని దృఢ సంకల్పంతో సమా వేశమయ్యారు. ఒకరినొకరు ఆప్యాయంగా పలకరించుకొని ఆనందం వ్యక్తం చేశా రు. తాత్కాలికంగా రెండు బీరువాలను పాఠశాలకు వితరణ చేశారు. అంతే కాకుం డా శాశ్వతంగా పాఠశాలకు తమ గుర్తు ఉండిపోయే విధంగా సహాయం చేసేందుకు ముందుకు వచ్చారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు చిట్టిబాబుతో ఫోన్లో సంప్రదిం చి పాఠశాలకు అవసరమైనది సూచిస్తే ఏర్పాటు చేసేందుకు తాము సిద్ధంగా ఉన్నట్లు చెప్పారు. పూర్వ విద్యార్థులలో కోలా హరినాథ్ వెంకటరెడ్డి కిట్టే గౌడు పాపన్న తదితరులు పాల్గొన్నారు.

19 మంది కంటి రోగులకు ఆపరేషన్లు

విశాలాంధ్ర - రాయచోటి క్రైమ్ : అన్నమయ్య జిల్లా కేంద్రమైన రాయచోటి పట్టణ పరిధిలోని చెన్న ముక్కపల్లె గ్రామంలో గల లయన్స్ కంటి ఆసుపత్రిలో ఆదివారం జరిగిన కంటి వైద్య శిబిరంలో 19 మంది కంటి రోగులకు ఆపరేషన్లు నిర్వహించారు. ఈ సందర్భంగా రాయచోటి నియోజవర్గంతో పాటు అన్నమయ్య జిల్లా పరిధిలోని రాజంపేట, రైల్వే కోడూరు, యర్రావారిపాలెం, కేవీ పల్లి, కలకడ, కలికిరి, పెద్దమండెం, గుర్రంకొండ, కదిరి, ఎన్.పి.కుంట, చక్రాయపేట తదితర ప్రాంతాల నుండి వచ్చిన 45 మంది కంటి రోగులకు పరీక్షలు నిర్వహించిన వైద్యులు అందులో అర్హులైన 19 మందికి ఆపరేషన్లు చేశారు. అలాగే గతంలో ఆపరేషన్ చేయించుకున్న 38 మంది కంటి రోగులకు వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా అద్దాలు, మందులు పంపిణీ చేశారు. అలాగే కంటి ఆపరేషన్ కోసం వచ్చిన రోగులతో పాటు వారి వెంట ఉండే వారికి భోజన వసతి కల్పించే నిమిత్తం సత్యసాయి సేవా సమితి సభ్యులు ఉషారాణి, శ్రీదేవి, రేవతి, పద్మావతి తదితరులు రూ.3 వేలు నగదు అందజేయడంతో పాటు రోగులకు అరటి పండ్లు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ చెన్నూరు అన్వర్ బాషా, లయన్ రెడ్డప్పరెడ్డి, కంటి వైద్యులు సురేష్ బాబు, ఆప్తాలిక్ అసిస్టెంట్ మూలీ రాజగోపాల్ రెడ్డి ఆసుపత్రి సిబ్బంది పాల్గొన్నారు.

మాచిరెడ్డిగారిపల్లెలో మా భవిష్యత్తుకు మీరే గ్యారంటీ

విశాలాంధ్ర -సుండుపల్లె : మండలంలోని మాచి రెడ్డిగారిపల్లెలో తెలుగు దేశం పార్టీ చేపట్టిన భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమం రాజంపేట నియోజకవర్గ ఇన్చార్జ్ మరియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బత్యాల చెంగల్ రాయుడు, మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు కల్లే రెడ్డప్ప గారి ఆధ్వర్యంలో భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమం నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమంలో సుండుపల్లె మండల పార్టీ అధ్యక్షుడు కల్లే రెడ్డప్ప, పార్లమెంట్ మహిళా అధ్యక్షురాలు అనసూయమ్మ, మండల ప్రధాన కార్యదర్శి ప్రసాదరాజు, ఆనంద నాయక్, మండల ఉపాధ్యక్షుడు ఎర్రంరెడ్డి మైనార్టీ సెల్ అధ్యక్షుడు చాంద్ బాషా బీసీ సెల్ అధ్యక్షుడు బెల్లాల రమణ, వాణిజ్య విభాగం దామోదర్ నాయుడు, శివ బాలయ్య, ఫణీంద్ర, సుండుపల్లె గ్రామ కమిటీ అధ్యక్షుడు సుబ్బరాము, మడితాడు గ్రామ కమిటీ అధ్యక్షుడు మహబూబ్ బాషా, బెస్త్ పల్లె గ్రామ కమిటీ అధ్యక్షుడు ఇస్మాయిల్, రామచంద్ర, జక్రియా, తులసమ్మ, పాల్గొన్నారు.

రాయచోటిలో టీడీపీ విజయం మొదలైంది

విశాలాంధ్ర - రాయచోటి క్రైమ్ : ఇటీవల జరిగిన పంచాయతీ ఉప ఎన్నికలలో భాగంగా రాయచోటి మండల పరిధిలోని శిబ్యాల గ్రామ పంచాయతీలోని 12 వ వార్డుకు పోటీ చేసిన టిడిపి మద్దతుదారుడు ఆసాది ఆదెయ్య గెలుపుతో రాయచోటి నియోజ కవర్గంలో టిడిపి విజయం మొదలైందని రాయచోటి నియోజకవర్గ టిడిపి ఇన్చార్జ్, మాజీ ఎమ్మెల్యే రమేష్ కుమార్ రెడ్డి అన్నారు. టిడిపి మద్దతుతో వార్డు మెంబర్ గా విజయం సాధించిన ఆసాధి ఆదెయ్య ఆదివారం మండలం మాజీ ఉపాధ్యక్షులు అనుంపల్లి రాంప్రసాద్రెడ్డి, మాజీ సర్పంచ్ విజయ మోహన్ రాజుతో పాటు శిబ్యాల గ్రామ నాయకులతో కలిసి రాయచోటి పట్టణంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో మాజీ ఎమ్మెల్యే రమేష్ కుమార్ రెడ్డిని మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా రమేష్ కుమార్ రెడ్డి టిడిపి మద్దతుతో విజయం సాధించిన ఆదెయ్యను గజమాలతో సత్కరించి అభినందనలు తెలియ జేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రజలు మార్పు కోరుకుంటున్నారని చెప్పారు.ఇందుకు ఉదాహరణగానే ఇటీవల గ్రామపంచాయతీ సర్పంచులతో పాటు వార్డు మెంబర్లకు జరిగిన ఎన్నికల్లో టిడిపి మద్దతుదారులు విజయం సాధించడమే నిదర్శనంగా చెప్పవచ్చునన్నారు. ఇప్పటికే రాష్ట్ర ప్రజలు వైసిపి ప్రభుత్వం సాగిస్తున్న అవినీతి,అరాచక,రాక్షస పాలన నుండి విముక్తి కోరుకుంటున్నారని తెలిపారు. ఎన్నికలు ఎప్పుడు వచ్చినా తెలుగుదేశం పార్టీని గెలిపించేం దుకు రాష్ట్రంలోని అన్ని వర్గాల ప్రజలు సిద్ధంగా ఉన్నారని చెప్పారు. ఈ కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర కార్యదర్శి గాజుల ఖాదర భాష, పట్టణ అధ్యక్షులు బోనమల ఖాదరవల్లి, మాజీ జడ్పిటిసి మల్లు సర్సారెడ్డి, టిడిపి నాయకులు సత్యారెడ్డి, గంగిరెడ్డి, మాజీ సర్పంచ్ జిలాని భాష, మాధవరం రమణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

కుమ్మరపల్లిలో చోరీ

విశాలాంధ్ర-రామాపురం : మండలం లోని కుమ్మరపల్లి చెందిన బాధి తుడు మోతపూరి జయరాం ఇంట్లో శనివారం రాత్రి గుర్తుతెలియని వ్యక్తులు చోరీ చేసి. రూ 3 లక్షలు రూపాయలు నష్టం వచ్చినట్లు గ్రామస్తులు తెలిపారు. వివరాలు లోకి వెళ్ళితే రామాపురం మండలం కుమ్మర పల్లె చెందిన మోత పూరి జయరాం తన భార్య లు ఇరువురు తమ కుమార్తె విజయవాడలో చదువుతుందని శనివారం వారు విజయవాడకు వెళ్లారని గుర్తుతెలియని వ్యక్తులు అది గమనించి ఇంట్లో ఎవరు లేని చూసి ముందు పక్కవున్న కాంపౌండ్ వాల్ ఎక్కి ఏనుగుపక్క ఉన్న డోరు లాక్ తీసి ఇంట్లోకి వెళ్లారని ఇంట్లో ఉన్న బీరువా. టీవీలు బయటికి తీసుకుని వచ్చి వాటిని పగలగొట్టి వెళ్లారని గ్రామస్తులు తెలిపారు. ఈ విషయాన్ని గ్రామస్తులు బాధ్యతలకు తెలియజేయగా అందులో బంగారు నగలు. నగదు సుమారు మూడు లక్షల వరకు ఉండిందని బాధ్యతలు తెలిపినట్టు గ్రామస్తులు తెలిపారు.

టీబి వ్యాధిగ్రస్తులకు పౌష్టికాహారం అందించాలి

విశాలాంధ్ర -సుండుపల్లె : టీబి వ్యాధిగ్రస్తులకు పౌష్టికాహారం అందజే యాలని సుండుపల్లి మానవతా శాఖ పేర్కొంది. మానవతా శాఖ నెలవారి సమావేశము మండల ప్రాథమిక పాఠశాల సుండుపల్లి నందు అధ్యక్షులు కృష్ణంరాజు అధ్యక్షతన ఆదివారం ఉదయము ఏర్పాటు చేయడమైనది. సభ్యులందరికీ అల్పాహారము ఏర్పాటు చేసి ఈ సమా వేశంలోని ముఖ్య తీర్మానాలు మండలంలో బాధపడుతున్న టీబి రోగుల కు పౌష్టికాహారం అందించడము మరియు ఈ సంవత్సరంల త్రిబుల్ ఐటీ మరియు మెడికల్ సీట్లు సాధించిన విద్యార్థులతో పాటు ప్రతిభావంతులను గుర్తించి సన్మానం చేయాలని ఏకగ్రీవంగా నిర్ణయిం చడం జరిగింది. కార్యక్రమంలో మానవతా శాఖ సభ్యులు పాల్గొన్నారు.

భారత రాజ్యాంగంపై బిజెపి విద్వేషం: కాంగ్రెస్

విశాలాంధ్ర-కడప కలెక్టరేట్ : భారత పార్లమెంటరీ వ్యవస్థ కు అత్యంత ప్రాణా ధార మైన, గౌరవప్రద మైన భారత రాజ్యాం గంపై భారతీయ జనతా పార్టీ, ఆ పార్టీ ప్రభుత్వం విద్వేషం వెళ్లగక్కుతోందని ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ మైనార్టీ విభాగపు ఉపాధ్యక్షుడు పఠాన్ మహమ్మద్ అలీ ఖాన్ ధ్వజమెత్తారు. కడప జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఆదివారం ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. భారత రాజ్యాంగంపై ఇటీవల రాజ్యసభలో ఓ బిల్లుకు సంబంధించిన చర్చ సందర్భంగా బిజెపి ఎంపీ, మాజీ సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి రంజన్ గోగోయ్ మాట్లాడుతూ భారత రాజ్యాంగం ప్రాథమిక నిర్మాణం సక్రమంగా లేదని, దీనిపై సం దేహాలు ఉన్నాయని, అందువల్ల భారత రాజ్యాంగం పై చర్చించాల్సిన అవసరం ఉందని విద్వేషపూరిత ప్రసంగం చేశారన్నారు. తద్వారా బిజెపి, ఆ పార్టీ ప్రభుత్వానికి భారత రాజ్యాంగంపై ఎలాంటి గౌరవం ఉందో అర్థమవుతుందని తెలిపారు. ప్రజల మధ్య మతపరమైన విద్వేషాలు రెచ్చగొట్టడం, ముస్లిం మైనార్టీలను వధించడం, వారి ఆస్తులను ధ్వంసం చేయడం ద్వారా తమ రాక్షస ప్రవృత్తిని రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్, భారతీయ జనతా పార్టీ ఉమ్మడి గా నేరాలు చేస్తున్నాయని ఆరోపించారు. కాంగ్రెస్ పార్టీ ఈ విధానాలను పూర్తిగా ఖండిస్తోందని తెలిపారు. 2024 లోక్సభ ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీ, దాని మూక సంస్థ ఆర్ఎస్ఎస్ కు ప్రజలు సమాధి కడతారని హెచ్చరించారు. ఈ సమావేశంలో కడప మున్సిపల్ కార్పొరేషన్ మాజీ కార్పొరేటర్ ఎం రామతుల్లా ఖాన్ కడప జిల్లా కాంగ్రెస్ కమిటీ ప్రధాన కార్యదర్శి కదిరి ప్రసాద్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

ప్రజలకు సేవలు అందించేందుకే సిఎస్ఆర్ హాస్పిటల్

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : కడప ప్రజలకు సేవలందిం చేందుకు సిఎస్ఆర్ హాస్పిటల్‌ను అపార అనుభవం కలిగిన డాక్టర్ సిహెచ్ శ్రవణ్ కుమార్ రెడ్డి, డాక్టర్ హిమబిందులు ప్రారం భించారని ప్రముఖ వైద్యులు పుత్త బాలిరెడ్డి తెలిపారు. ఆదివారం క్రిస్టియన్ లైన్ లోని రాజారాం కాంప్లెక్స్‌లో సిఎస్ ఆర్ హాస్పిటల్‌ను వారు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మంచి అనుభవం కలిగిన డాక్టర్లని వారి టాలెంట్‌తో పాటు వారికి అదృష్టం కూడా కలిసి రావాలని ఆయన కోరారు. డాక్టర్ శ్రావణ్ రెడ్డి మాట్లాడుతూ హైదరాబాదులో చాలా కాలంగా పని చేశానని ఇక్కడ ఎక్స్పర్టీస్ తో కడప ప్రజలకు మంచి వైద్యం అందించేందుకు, కడప వాసిగా ఇక్కడే సెటిల్ అవుతూ స్థానికంగా సేవలందించేందుకు వచ్చానని తెలిపారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ హిమ బిందు, కడపలోని ప్రముఖ డాక్టర్లు నరేంద్ర దేవ్, డాక్టర్ బాలకృష్ణ డాక్టర్ ప్రదీప్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.